




Postal Registration No. ATP/83/2022-24

# ఫోకస్ అనంత

email : anantha.atp123@gmail.com
తెలుగు దిన పత్రిక

ANANTHAPURAM I KURNOOL I AMARAVATHI I TIRUPATI I TADEPALLIGUDEM I VISHAKAPATNAM I KADAPA I HYDERABAD I KARIMNAGAR I NIZAMABAD I NALGONDA I MAHBUBNAGAR I WARANGAL I KHAMMAM

అనంతపురం సంపుటి : 07 సంచిక : 165 ఎడిటర్..కడపల మల్లికార్జున రావు పేజిలు : 08, వెల రూ. 5రూ/ గురువారం -26 - జూన్ - 2025



## చంద్రబాబు, లోకేశ్ లను తొక్కిపెట్టి నార తీయాలి కదా?: పవన్ కల్యాణ్ కు రోజా ప్రశ్న



మహిళల అక్రమ రవాణాపై
పవన్ ఎందుకు స్పందించడం లేదని నిలదీత
కూటమి ప్రభుత్వంపై రోజా తీవ్ర విమర్శలు
ఈవీఎంల ట్యాంపరింగ్‌తోనే కూటమి గెలిచిందని వ్యాఖ్య

అమరావతి: ఏపీలోని కూటమి ప్రభుత్వంపై మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు రోజా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో మహిళల అక్రమ రవాణా అంశంపై జనసేన అధినేత,

## భారత్‌తో చర్చలకు సిద్ధం పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్



సౌదీ యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్‌తో టెలిఫోన్ సంభాషణ
వివిధ అంశాలపై చర్చించడానికి పాక్ సుముఖంగా ఉందన్న షరీఫ్
ఉగ్రవాదాన్ని నిర్మూలించే వరకు పాకిస్థాన్‌తో చర్చలు

## ఒకప్పుడు దావోస్ వెళతామంటే... వద్దని సలహా ఇచ్చేవారు



అమరావతి: రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి ఏపీ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, పరిశ్రమలకు అనుకూలమైన వాతావరణం కల్పిస్తోందని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఫిక్కీ) ప్రశంసించింది. విజయవాడలో జరిగిన ఫిక్కీ జాతీయ కార్యవర్గ సమావేశంలో ఈ మేరకు ప్రతినిధులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. - వివరాలు 2 లో

## కేసీఆర్ వల్లే రేవంత్ రెడ్డి సీఎం అయ్యారు: కవిత

- ఆరు గ్యారెంటీల అమలుపై అసెంబ్లీలో చర్చకు రావాలని రేవంత్ కు కవిత సవాల్
- మహిళలను కాంగ్రెస్ మోసం చేసిందని ఆరోపణ
- గోదావరి జలాలను చంద్రబాబుకు రేవంత్ గిఫ్ట్ గా ఇచ్చారని విమర్శ


వివరాలు 2లో..

హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు తీరు, మహిళలకు చేసిన వాగ్దానాలపై చర్చించేందుకు అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సవాల్ విసిరారు. ఇదే సమయంలో, పెన్షన్ల పెంపుదల వంటి హామీలను

# ఇకపై ప్రతిరోజూ ప్రజలు, కార్యకర్తలతో మాట్లాడి ఫీడ్ బ్యాక్ తీసుకుంటాం

**ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తామన్న లోకేశ్**

- జులై 2 నుంచి ప్రభుత్వ విజయాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని కేడర్‌కు లోకేశ్ పిలుపు
- తల్లికి వందనం, మెగా డీఎస్సీ వంటి హామీల అమలు ప్రస్తావన
- అహంకారం వీడి, ఓర్పు సహనంతో ప్రజా సమస్యలు పరిష్కరించాలని సూచన
- రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా కూటమి ఏర్పాటు అన్న మంత్రి




అమరావతి: రాష్ట్రంలో నూతనంగా కొలువు దీరిన కూటమి ప్రభుత్వ విజయాలను జులై 2వ తేదీ నుంచి ప్రతి ఇంటికీ చేరవేయాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మచిలీపట్నంలో నిర్వహించిన ఉత్తమ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన ఏ ఒక్క కార్యకర్తను విస్మరించేది లేదని, వారి సేవలను తప్పనిసరిగా గుర్తిస్తామని ఈ సందర్భంగా లోకేశ్ హామీ ఇచ్చారు. ఇకపై పార్టీ అధినేత చంద్రబాబు, తాను ప్రతిరోజూ ఐదుగురు ప్రజలు, ఐదుగురు కార్యకర్తలతో నేరుగా మాట్లాడి ప్రభుత్వ కార్యక్రమాల అమలు తీరు, పార్టీ అంతర్గత సమస్యలపై ఫీడ్‌బ్యాక్ తీసుకుంటామని లోకేశ్ వెల్లడించారు. "కమ్యూనికేషన్ గ్యాప్ వల్ల కొన్ని సమస్యలు తలెత్తుతున్నాయి. పార్టీ సంస్థాగత విషయాలు, సమస్యలపై చంద్రబాబుతో ఎప్పటికప్పుడు చర్చిస్తున్నాను. పది నిర్ణయాల్లో ఒక తప్పు జరిగే అవకాశం ఉంటుంది. అలాంటి పొరపాట్లు జరిగినప్పుడు వివిధ స్థాయిల్లోని నాయకుల ద్వారా మా దృష్టికి తీసుకువస్తే వాటిని సరిదిద్దుకుంటాం" అని ఆయన అన్నారు. గత ఎన్నికలకు ముందు నిర్వహించిన బాబుసూపర్-6,



## సింగయ్య మృతి కేసు... క్వాష్ పిటిషన్ వేసిన జగన్

జగన్ పల్నాడు పర్యటన సందర్భంగా విషాదం
జగన్ వాహనం కింద పడి సింగయ్య మృతి
ఈ కేసులో ఏ2గా జగన్
ఇప్పటికే డ్రైవర్ అరెస్ట్
జగన్ బుల్లెట్ ప్రూఫ్ వాహనం సీజ్

## ఎమర్జెన్సీ చీకటి ఘట్టం ఏ భారతీయుడూ మర్చిపోడు



ఎమర్జెన్సీ విధించి నేటికి 50 ఏళ్లు
ఈ రోజును 'సంవిధాన్ హత్యా దివస్'గా జరుపుకుంటున్నామన్న మోదీ
నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని విమర్శ

ఢిల్లీ: భారతదేశ చరిత్రలో ఎమర్జెన్సీ ఒక చీకటి అధ్యాయమని, ఆ రోజులను ఏ భారతీయుడూ మరిచిపోలేరని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఇందిరా గాంధీ ప్రభుత్వం దేశంలో ఎమర్జెన్సీ విధించి నేటికి సరిగ్గా 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ రోజును దేశ ప్రజలతో పాటు తాము కూడా 'సంవిధాన్ హత్యా దివస్'గా పరిగణిస్తున్నామని తెలిపారు. ఎమర్జెన్సీ కాలంలో నాటి పాలకులు భారత రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలను పూర్తిగా పక్కనపెట్టారని ప్రధాని మోదీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మాకు ఇండియా ఫస్ట్... కొందరికి మోదీ ఫస్ట్: శశిథరూర్ పై ఖర్గే ఫైర్



మోదీని పొగిడిన శశిథరూర్‌పై ఖర్గే తీవ్ర వ్యాఖ్యలు
థరూర్ వ్యాఖ్యలు వ్యక్తిగతమే, పార్టీవి కావన్న కాంగ్రెస్
ఆపరేషన్ సిందూర్‌పై థరూర్ ఆర్టికల్‌తో కాంగ్రెస్‌లో దుమారం

## ఎమర్జెన్సీ ఒక చీకటి అధ్యాయం,రాజ్యాంగ ద్రోహం

ఎమర్జెన్సీ భారత చరిత్రలోనే అత్యంత చీకటి అధ్యాయమన్న పవన్
నాటి కాంగ్రెస్ ప్రభుత్వ అధికార దాహానికి నిదర్శనమని విమర్శ



రాజ్యాంగానికి ద్రోహం, ప్రజాస్వామ్యానికి అపహాస్యం జరిగిందని వ్యాఖ్య
ఈ దినాన్ని 'సంవిధాన్ హత్య దివస్'గా పాటిస్తున్నట్లు వెల్లడి



## బీఆర్ఎస్ సోషల్ మీడియా ప్రచారం.. స్పందించిన మహేశ్ కుమార్ గౌడ్

- బీఆర్ఎస్ సామాజిక మాధ్యమ ప్రచారాలు పూర్తిగా అవాస్తవమన్న టీపీసీసీ చీఫ్
- గత ప్రభుత్వం ఎన్నికల కోసమే పథకాలు తెచ్చిందని వ్యాఖ్య
- పదేళ్ల బీఆర్ఎస్ అభివృద్ధిని 18 నెలల్లోనే చేసి చూపించామన్న టీపీసీసీ చీఫ్
- కాంగ్రెస్ పాలనలో సామాజిక న్యాయానికి పెద్దపీట వేశామని వెల్లడి
- గోదావరి-బనకచర్ల అంశంపై సమగ్ర అధ్యయనం తర్వాతే నిర్ణయం



## దేశ చరిత్రలో ఈరోజు ఒక చీకటి రోజు: డీకే అరుణ

స్థానిక సంస్థల ఎన్నికలను ఎదుర్కొనే ధైర్యం కాంగ్రెస్‌కు లేదన్న డీకే అరుణ

# జూబ్లీహిల్స్ బై పోల్ లో గెలుపు వారిదే

**- తాజా సర్వే సంచలనం..!?**

- ★ సీఎం రేవంత్ సైతం పార్టీ సమావేశంలో బై పోల్ పైన దిశా నిర్దేశం
- ★ జూబ్లీహిల్స్ లో ఉప ఎన్నికకు ప్రధాన పార్టీలు సమాయత్తం
- ★ బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో జూబ్లీహిల్స్ బై పోల్ అనివార్యం
- ★ జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం బీఆర్ఎస్ కసరత్తు మొదలు పెట్టింది
- ★ ఈ సీటును తిరిగి దక్కించుకో వటం బీఆర్ఎస్ కు ప్రతిష్ఠాత్మకంగా




హైదరాబాద్: జూబ్లీహిల్స్ లో ఉప ఎన్నికకు ప్రధాన పార్టీలు సమాయత్తం అవుతున్నాయి. సీఎం రేవంత్ సైతం పార్టీ సమావేశంలో బై పోల్ పైన దిశా నిర్దేశం చేసారు. అభ్యర్థి ఎవరనేది హైకమాండ్ నిర్ణయిస్తుంద ని తేల్చి చెప్పారు. ఎవరికి వారు తామే అభ్యర్థిగా ప్రకటించుకోవద్దని స్పష్టం చేసారు. బీఆర్ఎస్ కు ఈ ఉప ఎన్నిక ప్రతిష్ఠాత్మకంగా మారుతోంది. బీజేపీ తమ మిత్రపక్షాలతో ఈ ఎన్నిక పైన చర్చలు చేస్తోంది. ఇక, తాజాగా ఈ బై పోల్ పైన ఒక ప్రధాన పార్టీ సర్వే చేయించగా.. అందులో ఆసక్తి కర అంశాలు వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో జూబ్లీహిల్స్ బై పోల్ అనివార్యంగా మారింది. ఈ సీటును తిరిగి దక్కించుకో వటం బీఆర్ఎస్ కు ప్రతిష్ఠాత్మకంగా మారుతోంది. కాంగ్రెస్ సైతం ఈ సీటు పైన ఆశలు పెంచుకుంటోంది. గ్రేటర్ పరిధిలో 2023 ఎన్నికల్లో ఒక్క సీటు గెలవ లేక పోయిన కాంగ్రెస్ కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో విజయం సాధించింది. బీఆర్ఎస్ సిట్టింగ్ సీటు ను కైవసం చేసుకుంది. ఇప్పుడు అదే తరహాలో జూబ్లీహిల్స్ ను గెలుచుకోవాలని భావిస్తోంది. కాగా, ఇక్కడ సామాజిక సమీకరణాల్లో భాగంగా ఎంఐఎం పాత్ర కీలకంగా మారుతోంది. ఎంఐఎం పోటీ చేస్తుందా లేదా అనేది స్పష్టత రావాల్సి ఉంది. కాంగ్రెస్ నుంచి ఇప్పటికే అజాహరుద్దీన్ తానే పోటీ చేస్తానని ప్రకటించారు. కాగా.. రేవంత్ మాత్రం అభ్యర్థిని పార్టీ నిర్ణయిస్తుందని చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం బీఆర్ఎస్ కసరత్తు మొదలు పెట్టింది. తమ పార్టీ నుంచి రెండు సార్లు విజయం సాధించిన గోపీనాథ్ కుటుంబానికి సీటు ఇవ్వాలని భావిస్తోంది. నియోజకవర్గం లో పబ్లిక్ పల్స్ పైన ఒక ప్రధాన పార్టీ సర్వే చేయిస్తున్నట్లు సమాచారం. గోపీనాథ్ సతీమణి సునీతను బరిలోకి దింపాలనేది బీఆర్ఎస్ ఆలోచనగా ఉంది.

## అంతరిక్షంలోకి శుభాంశు శుక్లా స్పందించిన రాష్ట్రపతి, ప్రధానమంత్రి

- యాక్సియం-4 మిషన్‌లో భారత వ్యోమగామి శుభాంశు శుక్లా అంతరిక్ష ప్రయాణం
- శుభాంశు శుక్లాకు రాష్ట్రపతి, ప్రధాని మోదీ అభినందనలు
- 14 రోజుల పాటు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో బృందం సభ్యులు

ఢిల్లీ: భారత అంతరిక్ష యాత్రల చరిత్రలో మరో మైలురాయి ఆవిష్కృతమైంది. భారత వాయుసేనకు చెందిన గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా యాక్సియం-4 మిషన్‌లో భాగంగా అంతరిక్షంలోకి



విజయవంతంగా పయనమయ్యారు. ఈ అంతర్జాతీయ బృందానికి ఆయన సారథ్యం వహిస్తున్నారు. ఈ చారిత్రాత్మక ప్రయోగం పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఈ చారిత్రాత్మక ప్రయోగం పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేస్తూ శుభాంశు శుక్లాకు, మిషన్ బృందానికి అభినందనలు తెలిపారు.

రాష్ట్రపతి, ప్రధాని ప్రశంసలు

# భారత్‌తో చర్చలకు సిద్ధం పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్



ఢిల్లీ: ఉగ్రవాద కార్యకలాపాలను పూర్తిగా అరికట్టేంత వరకు పాకిస్థాన్‌తో ఎలాంటి చర్చలు జరిపేది లేదని భారత ప్రభుత్వం స్పష్టం చేస్తున్నప్పటికీ, పాకిస్థాన్ మాత్రం చర్చల అంశాన్ని పదేపదే లేవనెత్తుతోంది. ఇరు దేశాల మధ్య పరిష్కారం కాని వివాదాలపై అర్థవంతమైన చర్చలకు తాము సిద్ధంగా ఉన్నామని పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తాజాగా మరోసారి ప్రకటించారు. సౌదీ అరేబియా యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్ (ఎంబీఎస్)తో ఇటీవల జరిపిన టెలిఫోన్ సంభాషణలో షరీఫ్ ఈ అంశాన్ని ప్రస్తావించినట్లు రేడియో పాకిస్థాన్ తెలిపింది. జమ్ముకశ్మీర్ సమస్య, ఉగ్రవాదం, వాణిజ్య సంబంధాలు, జలాల పంపిణీ వంటి కీలక అంశాలపై చర్చించడానికి పాకిస్థాన్ సుముఖంగా ఉందని ఆయన పేర్కొన్నట్లు తెలిపింది. పశ్చిమాసియాలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులపై సౌదీ యువరాజు ఎంబీఎస్, పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఫోన్‌లో చర్చించినట్లు తెలిసింది. ఈ సందర్భంగా భారత్, పాకిస్థాన్ మధ్య ప్రస్తుతం నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులను షరీఫ్ ప్రస్తావించారని, చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవడానికి తాము సిద్ధంగా ఉన్నామని చెప్పినట్లు సమాచారం. గతంలో పహల్గామ్ ప్రాంతంలో ఉగ్రదాడి జరిగిన అనంతరం, భారత సైన్యం పాకిస్థాన్‌పై సైనిక చర్య చేపట్టింది. ఈ పరిణామాల నేపథ్యంలో, అంతర్జాతీయ సమాజం నుంచి మద్దతు కూడగట్టేందుకు పాకిస్థాన్ ప్రయత్నించింది. ఇందులో భాగంగా సౌదీ అరేబియా, ఇరాన్, అజర్‌బైజాన్ వంటి దేశాలను సంప్రదించింది. పాకిస్థాన్‌తో చర్చల అంశంపై స్పందించిన భారత్, సరిహద్దు ఆవలి నుంచి ఉగ్రవాద కార్యకలాపాలు పూర్తిగా ఆగిపోయే వరకు ఎలాంటి చర్చలు ఉండవని తేల్చి చెప్పింది. ఉగ్రవాదం, చర్చలు ఏకకాలంలో కొనసాగడం అసాధ్యమని, నీరు, రక్తం కలిసి ప్రవహించలేవనే వాస్తవాన్ని గుర్తుంచుకోవాలని భారత్ గట్టిగా హెచ్చరించింది.

# మాకు ఇండియా ఫస్ట్... కొందరికి మోదీ ఫస్ట్: శశిథరూర్ పై ఖర్గే



ఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కాంగ్రెస్ నేత శశిథరూర్ ప్రశంసించడంపై ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రంగా స్పందించారు. "మాకు దేశమే ప్రథమం, కానీ కొందరు వ్యక్తులకు మోదీయే ప్రథమం" అంటూ శశిథరూర్ ని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత భారతదేశం చేపట్టిన దౌత్యపరమైన చర్యలపై 'ది హిందూ' పత్రికలో శశిథరూర్ రాసిన వ్యాసం చుట్టూ జరుగుతున్న చర్చల నేపథ్యంలో ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు. ఆ వ్యాసంలో, ప్రధానమంత్రి మోదీ శక్తి, చైతన్యం, ప్రపంచ వేదికపై నిమగ్నమవ్వాలనే ఆయన తపన భారతదేశానికి "ప్రధాన ఆస్తి"గా నిలుస్తోందని, అయితే దీనికి మరింత మద్దతు అవసరమని థరూర్ పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీని ఇబ్బందికి గురిచేయడమే కాకుండా... పార్టీ హైకమాండ్ కు, థరూర్‌కు మధ్య దూరాన్ని మరింత పెంచాయి. పార్టీ లైన్‌కు అనుగుణంగా థరూర్ మాట్లాడకపోవడంపై హైకమాండ్ అసంతృప్తితో ఉంది. మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ, "శశిథరూర్ ఇంగ్లిష్ చాలా ధారాళంగా మాట్లాడతారు. నాకు ఇంగ్లిష్ అంత బాగా రాదు. ఆయన భాష చాలా బాగుంటుంది. అందుకే ఆయన్ను కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడిగా నియమించాం" అని అన్నారు. 26 మంది అమాయకులు మరణించిన పహల్గామ్ దాడి తర్వాత, ప్రతిపక్షాలన్నీ సైన్యానికి అండగా నిలుస్తాయని చెప్పాయని ఖర్గే గుర్తుచేశారు. "దేశం ముందు, పార్టీ తర్వాత అన్నాం. కానీ కొందరు వ్యక్తులు 'మోదీ ముందు, దేశం తర్వాత' అని భావిస్తున్నారు. మేమేం చేయగలం?" అని ఆయన వ్యాఖ్యానించారు. మరోవైపు ఓ కార్యక్రమంలో థరూర్ మాట్లాడుతూ, తాను రాసిన వ్యాసాన్ని తాను బీజేపీలో చేరడానికి చేస్తున్న ప్రయత్నంగా చూడరాదని, అది జాతీయ ఐక్యత, దేశ ప్రయోజనాలు, భారతదేశానికి అండగా నిలవడమనే ఉద్దేశంతో చేసిందని స్పష్టం చేశారు.

# ఎమర్జెన్సీ ఒక చీకటి అధ్యాయం,రాజ్యాంగ ద్రోహం

అమరావతి: స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఎమర్జెన్సీ ఒక చీకటి అధ్యాయమని ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. ఇది కేవలం రాజకీయ ఘటన మాత్రమే కాదని, రాజ్యాంగానికి జరిగిన ఘోర ద్రోహమని ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను అపహాస్యం చేయడమేనని, నాటి కాంగ్రెస్ నాయకత్వపు అధికార దాహానికి నిదర్శనమని జనసేనాని తీవ్రంగా విమర్శించారు. ఎమర్జెన్సీ విధించి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా పవన్ 'ఎక్స్' (గతంలో ట్విట్టర్) ద్వారా స్పందించారు. "పత్రికల గొంతు నొక్కేశారు. ప్రతిపక్షాల స్వరం అణచివేశారు. ప్రాథమిక హక్కులను కాలరాశారు. లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్, అటల్ బిహారీ వాజ్‌పేయి, ఎల్.కె. అద్వానీ, జార్జ్ ఫెర్నాండెజ్, మొరార్జీ దేశాయ్ వంటి ఎందరో మహానాయకులను ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిలబడినందుకు జైళ్లలో నిర్బంధించారు" అని పవన్ కల్యాణ్ గుర్తుచేశారు. "ఈ రాజ్యాంగ ద్రోహానికి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నిరంకుశత్వానికి వ్యతిరేకంగా నిర్భయంగా నిలబడి మన ప్రజాస్వామ్య గౌరవాన్ని నిలబెట్టిన వారి త్యాగాలను స్మరించుకుంటూ 'సంవిధాన్ హత్య దివస్' పాటిస్తున్నాం. అణచివేతకు వ్యతిరేకంగా నిలబడిన నాయకుల త్యాగాలను, గొంతులు నొక్కేయబడిన లక్షలాది మంది ఆవేదనను మనం గుర్తుంచుకోవాలి. రాజకీయాల పేరుతో మన రాజ్యాంగంతో రాజీపడే ఏ ప్రయత్నాన్నైనా ఈ రోజు కూడా మనం అప్రమత్తంగా ఎదుర్కోవాలి" అని పవన్ కల్యాణ్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు.

# బీఆర్ఎస్ సోషల్ మీడియా ప్రచారం.. స్పందించిన మహేశ్ కుమార్ గౌడ్

హైదరాబాద్: బీఆర్ఎస్ సామాజిక మాధ్యమాల ద్వారా చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు ఎంతమాత్రం విశ్వసించవద్దని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. బుధవారం గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలను తిప్పికొట్టారు. "కాంగ్రెస్ హయాంలో రాష్ట్రంలో సాగుతున్న సామాజిక న్యాయం మరే ప్రభుత్వ హయాంలోనూ జరగలేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే పథకాలను ప్రవేశపెట్టింది. దీనికి నిదర్శనమే హుజూరాబాద్ ఉప ఎన్నికల సమయంలో హడావుడిగా దళితబంధు పథకాన్ని తీసుకురావడం" అని మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అద్భుతంగా పరిపాలన అందిస్తోందని, దీనిని చూసి ఓర్వలేకే బీఆర్ఎస్ నాయకులు సామాజిక మాధ్యమాల్లో కట్టుకథలతో దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి కంటే, కేవలం 18 నెలల తమ కాంగ్రెస్ పాలనలోనే ఎక్కువ అభివృద్ధి చేసి చూపించామని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. "పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పరిస్థితి ఏమిటో, వారి పాలనలో రాష్ట్రం ఎంత నష్టపోయిందో ప్రజలందరికీ బాగా తెలుసు. రాష్ట్ర ప్రజల అవసరాలను, రాష్ట్ర హక్కులను గత ప్రభుత్వం పూర్తిగా తాకట్టుపెట్టింది" అని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించిన అంశంపై తమ ప్రభుత్వం లోతుగా అధ్యయనం చేస్తోందని, అన్ని విషయాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే దీనిపై ఒక స్పష్టమైన నిర్ణయాన్ని ప్రకటిస్తామని మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. ప్రజలకు వాస్తవాలు వివరించి, భారాస చేస్తున్న తప్పుడు ప్రచారాలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# సింగయ్య మృతి కేసు... క్వాష్ పిటిషన్ వేసిన జగన్

అమరావతి: వైసీపీ అధినేత జగన్ ఇటీవలి పల్నాడు జిల్లా సత్తెనపల్లి పర్యటన సందర్భంగా విషాదకర ఘటనలు చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. మొత్తం ముగ్గురు వ్యక్తులు ఈ పర్యటన సందర్భంగా చనిపోయారు. జగన్ వాహనం చక్రాల కింద పడి సింగయ్య అనే వ్యక్తి దుర్మరణం చెందారు. ఈ ప్రమాదానికి సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది. ఈ ఘటనకు సంబంధించి జగన్ తో పాటు, కారు డ్రైవర్, పలువురు వైసీపీ నేతలపై కేసు నమోదయింది. ఈ కేసులో జగన్ ఏ2గా ఉన్నారు. ఇప్పటికే కారు డ్రైవర్ ను పోలీసులు అరెస్ట్ చేశారు. జగన్ బుల్లెట్ ప్రూఫ్ కారును కూడా సీజ్ చేశారు. ఈ నేపథ్యంలో జగన్ తో పాటు కేసులోని ఇతర నిందితులు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. కేసును కొట్టివేయాలని కోరుతూ హైకోర్టులో క్వాష్ పిటిషన్ వేశారు. పిటిషన్ ను స్వీకరించిన హైకోర్టు... నేడు విచారణ జరుపుతామని తెలిపింది.

# ఇకపై ప్రతిరోజూ ప్రజలు, కార్యకర్తలతో మాట్లాడి ఫీడ్ బ్యాక్ తీసుకుంటాం

మొదటి పేజి తరువాయి

గత ఎన్నికలకు ముందు నిర్వహించిన బాబుసూపర్-6, బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారంటీ వంటి కార్యక్రమాలతో పాటు ఎన్నికల అనంతరం చేపట్టిన మన టీడీపీ, సభ్యత్వ నమోదు కార్యక్రమాల్లో కార్యకర్తలు చురుగ్గా పాల్గొన్నారని ప్రశంసించారు. పార్టీ కార్యకలాపాలను డిజిటల్ విధానంలో ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో అనుసంధానించి పనిచేసిన వారిని గుర్తించాలన్నదే తమ పార్టీ విధానమని స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చాక కూడా కేడర్‌ను మరువకుండా చంద్రబాబు, తాను ప్రతి జిల్లాకు వెళ్లినప్పుడల్లా కార్యకర్తలను కలుస్తున్నామని గుర్తుచేశారు.

జులై 2 నుంచి గడపగడపకు వెళ్లండి

జులై 2వ తేదీ నుంచి ప్రతిఒక్కరూ గడపగడపకు వెళ్లి, గత ఏడాది కాలంలో ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజలకు వివరించాలని లోకేశ్ దిశానిర్దేశం చేశారు. "బాబు సూపర్-6 కార్యక్రమాలన్నింటినీ ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం. తల్లికి వందనం పథకం కింద ఒకే జీఓతో రూ.8,745 కోట్లను లబ్ధిదారుల ఖాతాల్లో జమచేశాం. ఆర్థిక ఇబ్బందులు ఎదురైనప్పటికీ నిర్దేశిత సమయానికే తల్లికి వందనం పథకాన్ని విజయవంతంగా అమలుచేశాం" అని తెలిపారు. మెగా డీఎస్సీ ద్వారా 16,347 టీచర్ పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టామని, పెద్దఎత్తున పరిశ్రమలను ఆకర్షించడం ద్వారా ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనకు శాయశక్తులా కృషిచేస్తున్నామని వివరించారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేనివిధంగా వృద్ధులకు రూ.4,000 పెన్షన్ అందిస్తున్నామన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు



ప్రయాణ సౌకర్యాన్ని అమలు చేయబోతున్నామని లోకేశ్ ప్రకటించారు.

అహంకారం వీడండి, ఓర్పుతో ప్రజల్లోకి వెళ్లండి

ప్రజలు అహంకారాన్ని, ఇగోలను ఏమాత్రం హర్షించరని లోకేశ్ పార్టీ శ్రేణులకు హితవు పలికారు. "గత పాలకులు అహంకారంతో వ్యవహరించడం వల్లే వారి సంఖ్య 151 నుంచి 11కి పడిపోయింది. ఏ నాయకుడైనా తప్పుగా ప్రవర్తిస్తే ఆ ప్రభావం పార్టీపై పడుతుంది. ప్రజల్లోకి వెళ్లి ఓర్పు, సహనంతో వారు చెప్పే సమస్యలను వింటూ వాటి పరిష్కారానికి కృషిచేయండి" అని సూచించారు. గత ప్రభుత్వం కక్షసాధింపు చర్యగా నిలిపివేసిన ఉపాధి హామీ, నీరు-చెట్టు పథకాల బిల్లులను 90 శాతం వరకు క్లియర్ చేశామని, మిగిలిన బిల్లులను కూడా జులైలోగా అందజేసేలా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. కార్యకర్తలపై గత ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసులు, పెండింగ్‌లో ఉన్న బిల్లుల వంటి సమస్యలుంటే మంగళగిరిలోని కేంద్ర కార్యాలయానికి వచ్చి పరిష్కరించుకోవచ్చని భరోసా ఇచ్చారు.

రాష్ట్ర ప్రయోజనాల కోసమే కూటమి

గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచి దివాలా తీయించిందని లోకేశ్ విమర్శించారు. ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల్లో ప్రధాని నరేంద్ర మోదీ అన్ని విధాలా సహకరిస్తూ రాష్ట్రానికి ఆక్సిజన్ అందిస్తున్నారని అన్నారు. అమరావతి, విశాఖ ఉక్కు, విశాఖ రైల్వే జోన్ వంటి అన్ని కీలక అంశాలపై ప్రధాని సానుకూలంగా ఉన్నారని తెలిపారు. "రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణ కోసమే టీడీపీ, జనసేన, బీజేపీల కూటమి ఏర్పడింది. ఈ కూటమిలో మనది పెద్దన్న పాత్ర. ఏవైనా సమస్యలుంటే కూర్చుని మాట్లాడుకుని పరిష్కరించుకుంటూ సమన్వయంతో ముందుకు సాగాలి" అని దిశానిర్దేశం చేశారు. టీడీపీ చొరవ వల్లే వక్ఫ్ బిల్లులో నాలుగు కీలక సవరణలు చేశారని, ఇది పార్టీకి ఉన్న కమిట్‌మెంట్‌కు నిదర్శనమని పేర్కొన్నారు. పార్టీలో ఏ ఒక్క నాయకుడు కూడా గతంలో తాము పడిన ఇబ్బందులు, ఎదుర్కొన్న అవమానాలను మరువకూడదని హితవు పలికారు. చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసిన సమయంలో తాను ఆయనను కలిసేందుకు తీవ్రస్థాయిలో పోరాడాల్సి వచ్చిందని లోకేశ్ గుర్తుచేసుకున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రులు కొల్లు రవీంద్ర, వాసంశెట్టి సుభాశ్, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఒకప్పుడు దావోస్ వెళతామంటే... వద్దని సలహా ఇచ్చేవారు

మొదటి పేజి తరువాయి

విజయవాడలో జరిగిన ఫిక్కీ జాతీయ కార్యవర్గ సమావేశంలో ఈ మేరకు ప్రతినిధులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫిక్కీ ప్రతినిధులు ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికారు. సమావేశంలో ఫిక్కీ ప్రతినిధులు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న పారిశ్రామిక విధానాలు, తీసుకుంటున్న చర్యలు పరిశ్రమల అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతున్నాయని కొనియాడారు. ముఖ్యంగా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) విషయంలో చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వం చూపుతున్న చొరవను వారు ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించుకున్న "స్వర్ణాంధ్ర విజన్ 2047" లక్ష్యాలను సాకారం చేసేందుకు తమవంతు సంపూర్ణ మద్దతు ఉంటుందని ఫిక్కీ జాతీయ కార్యవర్గం ప్రభుత్వానికి హామీ ఇచ్చింది. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, గతంలో నాటి ప్రధాని పీవీ నరసింహారావు ప్రపంచీకరణకు (గ్లోబలైజేషన్) పచ్చజెండా ఊపడం వల్లే దేశ ఆర్థిక వ్యవస్థ గాడిన పడిందని తెలిపారు. పీవీ నరసింహారావు ఆ నిర్ణయం కొన్ని తప్పనిసరి పరిస్థితుల్లో తీసుకున్నారని కొందరు చెబుతున్నప్పటికీ, ఆ చర్య దేశానికి ఎంతో మేలు చేసిందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానం శరవేగంగా అభివృద్ధి చెందుతోందని, మనం ఇప్పుడు క్వాంటమ్ కంప్యూటర్ వంటి ఆధునిక సాంకేతికతల గురించి మాట్లాడుకుంటున్నామని ఆయన అన్నారు. వందేళ్లకు పైగా చరిత్ర కలిగిన ఫిక్కీ వంటి సంస్థలు దేశ పారిశ్రామిక ప్రగతిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గతంలో తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పారిశ్రామికవేత్తలతో మాట్లాడి రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించేందుకు అనేకసార్లు దావోస్ వంటి ప్రపంచ ఆర్థిక సదస్సులకు హాజరయ్యానని చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. "ఒకప్పుడు వ్యాపారవేత్తలతో రాజకీయ నాయకులు పెద్దగా మాట్లాడేవారు కాదు. దావోస్ వెళ్తామంటే, ప్రజల్లో తప్పుడు సంకేతాలు వెళ్తాయని వద్దని సలహా ఇచ్చేవారు. అయినా నేను వెళ్ళాను, పారిశ్రామికవేత్తలతో చర్చించి రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడానికి ప్రయత్నించాను" అని ఆయన తన అనుభవాలను పంచుకున్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి పారిశ్రామిక ప్రగతి కీలకమని, ఆ దిశగా ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు.



# దేశ చరిత్రలో ఈరోజు ఒక చీకటి రోజు: డీకే అరుణ

హైదరాబాద్: తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీపై బీజేపీ మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లే ధైర్యం కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని ఆమె ఎద్దేవా చేశారు. రైతు సంక్షేమంపై గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం, రెండు ఎకరాల భూమి ఉన్న చిన్న రైతులకు కూడా రైతు భరోసా అందించడంలో విఫలమైందని విమర్శించారు. ఇలాంటి పరిస్థితుల్లో రైతు భరోసా పేరుతో సంబరాలు చేసుకోవడం హాస్యాస్పదంగా ఉందని, ఇది కాంగ్రెస్ నేతలకే తెలియాలని ఆమె అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను ఎదుర్కోవడానికి కాంగ్రెస్ పార్టీ భయపడుతోందని, అందుకే ఎన్నికల నిర్వహణలో జాప్యం చేస్తోందని ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బీజేపీ నాయకులందరూ బాధితులేనని డీకే అరుణ తెలిపారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆమె సూటిగా ప్రశ్నించారు. అదేవిధంగా, కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై కూడా సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ రెండు కీలకమైన అంశాలపై సీబీఐ విచారణ కోరడంలో ప్రభుత్వం ఎందుకు వెనుకాడుతోందో చెప్పాలని ఆమె నిలదీశారు. జూన్ 25వ తేదీ భారతదేశ చరిత్రలోనే ఒక చీకటి రోజని ఎంపీ డీకే అరుణ అభివర్ణించారు. ఎమర్జెన్సీ పేరుతో కాంగ్రెస్ పార్టీ దేశంలో చేసిన అరాచకాలు, ప్రజలపై సాగించిన దౌర్జన్యాల గురించి నేటి తరానికి తెలియాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు. నాడు పేదలపై అకృత్యాలకు పాల్పడిన కాంగ్రెస్ పార్టీ, నేడు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ సామాజిక న్యాయం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ తన సొంత అజెండాను దేశంపై రుద్దేందుకే గతంలో రాజ్యాంగ సవరణలు చేసిందని ఆరోపించారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు తూట్లు పొడిచిన కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు రాజ్యాంగం గురించి మాట్లాడటం సిగ్గుచేటని విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ప్రపంచవ్యాప్తంగా లభిస్తున్న ఆదరణ, కీర్తి ప్రతిష్టలను చూసి రాహుల్ గాంధీ ఓర్వలేకపోతున్నారని డీకే అరుణ ధ్వజమెత్తారు. "ఆపరేషన్ సిందూర్" ద్వారా భారతదేశ శక్తి సామర్థ్యాలను పాకిస్థాన్‌కు రుచి చూపించామని ఆమె గుర్తుచేశారు. ప్రధానమంత్రి మోదీని విమర్శించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ముందుగా ఎమర్జెన్సీ కాలం నాటి కాంగ్రెస్ దురాగతాల గురించి మాట్లాడాలని ఆమె హితవు పలికారు.




# కేసీఆర్ వల్లే రేవంత్ రెడ్డి సీఎం అయ్యారు: కవిత

మొదటి పేజి తరువాయి

ఇదే సమయంలో, పెన్షన్ల పెంపుదల వంటి హామీలను నెరవేర్చాలని కోరుతూ ఏఐసీసీ అగ్రనేత సోనియా గాంధీకి పోస్టుకార్డులు పంపే ఉద్యమానికి ఆమె శ్రీకారం చుట్టారు. గోదావరి జలాల అంశంపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసరడంపై కవిత స్పందిస్తూ... "యస్.. అసెంబ్లీలో కచ్చితంగా చర్చిద్దాం. అయితే, ఆరు గ్యారెంటీల అమలు, మహిళలను మోసం చేసిన అంశాలపై కూడా చర్చ జరగాలి" అని డిమాండ్ చేశారు. కేసీఆర్ దమ్ము ఏమిటో అసలైన కాంగ్రెస్ పార్టీకి తెలుసు కాబట్టే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, తెలంగాణ వచ్చింది కాబట్టే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాగలిగారని ఆమె అన్నారు. ఈ విషయాన్ని విస్మరించి రేవంత్ రెడ్డి మాట్లాడటం బాధాకరమని, ఆయన మరింత హుందాగా వ్యవహరించాలని సూచించారు. చంద్రబాబును రేవంత్ పిలిచి హైదరాబాద్ బిర్యానీ తినిపించి, గోదావరి నీళ్లను కానుకగా ఇచ్చారని కవిత ఆరోపించారు. రేవంత్ రెడ్డికి అబద్ధాలు చెప్పడం పరిపాటిగా మారిందని, 2016లో పోలవరం, బనకచర్ల అంశమే లేదని ఆమె వ్యాఖ్యానించారు. కేసీఆర్ కలలో కూడా తెలంగాణకు నష్టం తలపెట్టరని కవిత స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా ఎన్నికలకు వెళ్తే కాంగ్రెస్ పార్టీని ప్రజలు క్షమించరని ఆమె హెచ్చరించారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ నాయకులు సోనియా గాంధీ సంతకంతో కూడిన గ్యారెంటీ కార్డులను ఇంటింటికీ పంపిణీ చేశారని కవిత గుర్తు చేశారు. సోనియా గాంధీ ముఖం చూసి ఓట్లేసిన మహిళలను, వృద్ధులను, వికలాంగులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆమె ధ్వజమెత్తారు. ఇచ్చిన హామీల ప్రకారం పెన్షన్ల మొత్తాన్ని పెంచేలా సీఎం రేవంత్ రెడ్డికి ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ వేలాది పోస్టుకార్డులను సోనియా గాంధీకి పంపుతున్నామని తెలిపారు. "కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు పూర్తయినా ఇచ్చిన హామీలు అమలు చేయలేదు. వృద్ధులకు రూ.2 వేల పెన్షన్ ను రూ.4 వేలకు పెంచుతామన్న హామీని విస్మరించారు. వికలాంగుల పెన్షన్ ను రూ.4 వేల నుంచి రూ.6 వేలకు పెంచకుండా మోసం చేశారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామన్న హామీ ఏమైంది?" అని కవిత ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ హామీలన్నింటినీ తక్షణమే నెరవేర్చాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ పోస్టుకార్డుల ఉద్యమం ద్వారా ప్రభుత్వానికి తమ నిరసన తెలియజేస్తామని కవిత పేర్కొన్నారు.

# అంతరిక్షంలోకి శుభాంశు శుక్లా స్పందించిన రాష్ట్రపతి, ప్రధానమంత్రి

మొదటి పేజి తరువాయి

రాష్ట్రపతి, ప్రధాని ప్రశంసలు

ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్పందిస్తూ, "భారత్ నుంచి గ్రూప్ కెప్టెన్‌గా వెళ్లిన శుభాంశు శుక్లా భారత అంతరిక్ష చరిత్రలో ఒక నూతన అధ్యాయాన్ని లిఖించారు. మీ ప్రయాణం పట్ల దేశం మొత్తం గర్వంగా, సంతోషంగా ఉంది. మీరు, యాక్సియం-4 మిషన్‌లోని ఇతర దేశాల వ్యోమగాములు 'వసుధైక కుటుంబం' అనే భావనను మరోసారి ప్రపంచానికి చాటిచెప్పారు. నాసా, ఇస్రో మధ్య నెలకొన్న శాశ్వత భాగస్వామ్యానికి ఈ మిషన్ అద్దం పడుతోంది. ఈ యాత్ర సంపూర్ణంగా విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నాను. అంతరిక్ష కేంద్రంలో వ్యోమగాములు నిర్వహించే ప్రయోగాలు, శాస్త్రీయ అధ్యయనాలు భవిష్యత్ అంతరిక్ష యాత్రలకు మార్గదర్శకంగా నిలుస్తాయి" అని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా ఈ అంతరిక్ష యాత్ర విజయంపై స్పందించారు. భారత్, హంగేరీ, పోలాండ్, అమెరికా దేశాలకు చెందిన వ్యోమగాములతో కూడిన ఈ ప్రయోగం విజయవంతం కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. భారత వ్యోమగామి, గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ఐఎస్ఎస్) వెళ్లిన తొలి భారతీయుడిగా చరిత్ర సృష్టించారని ప్రధాని మోదీ అన్నారు. కోట్లాది మంది భారతీయుల కలలు, ఆశలు, ఆకాంక్షలను శుభాంశు తనతో పాటు మోసుకెళ్లారని ఆయన అభివర్ణించారు. అమెరికాలోని ఫ్లోరిడాలో ఉన్న నాసా కెన్నెడీ స్పేస్ సెంటర్ నుంచి బుధవారం మధ్యాహ్నం 12:01 గంటలకు (భారత కాలమానం ప్రకారం) ఫాల్కన్ 9 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. ప్రయోగం జరిగిన నిమిషాలకే, వ్యోమగాములు ప్రయాణిస్తున్న వ్యోమనౌక రాకెట్ నుంచి విజయవంతంగా విడిపోయి, భూకక్ష్యలోకి ప్రవేశించింది. సుమారు 28 గంటల ప్రయాణం అనంతరం, గురువారం సాయంత్రం 4:30 గంటలకు (భారత కాలమానం ప్రకారం) ఈ వ్యోమనౌక అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంతో అనుసంధానం కానుంది. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో శుభాంశు శుక్లా నేతృత్వంలోని బృందం 14 రోజుల పాటు బస చేస్తుంది. ఈ సమయంలో వారు భారరహిత స్థితిలో పలు కీలక ప్రయోగాలు నిర్వహిస్తారు. అంతేకాకుండా, అంతరిక్షం నుంచే ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో, పాఠశాల విద్యార్థులతో, ఇతర ప్రముఖులతో సంభాషించనున్నారు. ఈ యాత్ర ద్వారా అంతరిక్ష విజ్ఞాన రంగంలో మరిన్ని కొత్త ఆవిష్కరణలు సాధ్యమవుతాయని శాస్త్రవేత్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# జూబ్లీహిల్స్ బై పోల్ లో గెలుపు వారిదే

మొదటి పేజి తరువాయి

గోపీనాథ్ సతీమణి సునీతను బరిలోకి దింపాలనేది బీఆర్ఎస్ ఆలోచనగా ఉంది. అయితే, గోపీనాథ్ కుటుంబ సభ్యులు ఈ అంశం పైన ఇంకా నిర్ణయానికి రాలేద ని గులాబీ పార్టీ నేతలు చెబుతున్నారు. సునీత బరిలోకి దిగటానికి అంగీకరించకుంటే విష్ణు వర్ధన్ రెడ్డికి సీటు ఇస్తే ఫలితం ఎలా ఉంటుందని బీఆర్ఎస్ ఆలోచన చేస్తుంది. కాగా, సర్వేలో నియోజక వర్గ ప్రజల మూడ్ తెలుసుకునేందుకు బీఆర్ఎస్ ప్రయత్నిస్తోంది. మాగంటి కుటుంబ సభ్యులకే సీటు ఇస్తేనే బీఆర్ఎస్ కు కలిసి వచ్చే పరిస్థితి ఉన్నట్లు సర్వే సంస్థల సమాచారం. కాగా, ఎంఐఎం సహకారం ఏ రూపంలో కాంగ్రెస్ కు అందినా... అధికార పార్టీకి సీటు దక్కే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తేల్చినట్లు తెలుస్తోంది. ఇక్కడ గెలుపు సిట్టింగ్ సీటు కావటంతో బీఆర్ఎస్ ... అధికారంలో ఉండటంతో కాంగ్రెస్ కు ప్రతిష్ఠా త్మకంగా మారుతోంది. ఇదే సమయంలో బీజేపీ నుంచి ఒక పారిశ్రామిక వేత్త పేరు ప్రముఖంగా ఈ సీటు కోసం వినిపిస్తోంది. కాగా, టీడీపీ.. జనసేన నుంచి మద్దతుతో మూడు పార్టీల ఉమ్మడి అభ్యర్థి ని బరిలోకి దించాలనేది కమలం పార్టీ నేతల ఆలోచనగా ఉందని చెబుతున్నారు. ఈ పార్టీలు ఇప్పటికే సర్వేలు చేయిస్తున్నట్లు తెలుస్తోంది. అక్టోబర్ లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక జరిగే అవకా శం ఉందని అంచనా వేస్తున్నారు. అయితే, సర్వే నివేదికల్లో మాత్రం ఏ పార్టీకి ఏకపక్షంగా లేదనే విషయం స్పష్టం అవుతోంది. ఎంఐఎం సహకారం.. ప్రధాన పార్టీలు అభ్యర్దుల ఖరారు తరువాత పరిస్థితుల్లో మార్పు ఉండే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. దీంతో, జూబ్లీహిల్స్ బై పోల్ ఇప్పుడు రాజకీయంగా ఉత్కంఠతను పెంచుతోంది.

# చంద్రబాబు, లోకేశ్ లను తొక్కిపెట్టి నార తీయాలి కదా? - పవన్ కల్యాణ్ కు రోజా ప్రశ్న

అమరావతి: ఏపీలోని కూటమి ప్రభుత్వంపై మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు రోజా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో మహిళల అక్రమ రవాణా అంశంపై జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఎందుకు మౌనంగా ఉంటున్నారని ఆమె సూటిగా ప్రశ్నించారు. తమ అధినేత జగన్ సభలకు ప్రజల నుంచి వస్తున్న స్పందనను అడ్డుకునేందుకే ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. తాజాగా మీడియా ప్రతినిధులతో మాట్లాడిన రోజా... కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన "సూపర్ సిక్స్" హామీలను పూర్తిగా విస్మరించిందని మండిపడ్డారు. "పాలనను పక్కనపెట్టి దాడులు, అరాచకాలకు పాల్పడుతున్నారు. కూటమి ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు" అని రోజా పేర్కొన్నారు. ఎన్నికల్లో జగన్‌ను ప్రజలు ఓడించలేదని, ఈవీఎంలలో జరిగిన గోల్‌మాల్ ద్వారానే ఆయన ఓటమిపాలయ్యారని ఆమె ఆరోపించారు. "అధికారం ఎవరికీ శాశ్వతం కాదనే విషయాన్ని కూటమి నేతలు గుర్తుంచుకోవాలి. ఈవీఎంలతో గెలిచామన్న అహంకారం వారి మాటల్లో స్పష్టంగా కనిపిస్తోంది" అని రోజా వ్యాఖ్యానించారు. మహిళల అక్రమ రవాణా అంశాన్ని ప్రస్తావిస్తూ... "మహిళల అక్రమ రవాణాపై పవన్ ఎందుకు మాట్లాడటం లేదు? ఇప్పుడు మీ ప్రభుత్వమే అధికారంలో ఉంది కదా పవన్ కల్యాణ్. మరి ఇప్పుడు చంద్రబాబు, లోకేశ్ లను తొక్కిపెట్టి నార తీయాలి కదా?" అని ఆయనను ఉద్దేశించి ప్రశ్నించారు. వైఎస్ జగన్ నిర్వహించే సభలకు ప్రజలు పెద్దఎత్తున తరలిరాకుండా అడ్డుకోవాలనేది ప్రభుత్వ కుట్రలో భాగమేనని ఆమె ఆరోపించారు. రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులపై ప్రజలు అసంతృప్తితో ఉన్నారని, త్వరలోనే వారి ఆగ్రహం కట్టలు తెంచుకుంటుందని రోజా అభిప్రాయపడ్డారు.

# ఎమర్జెన్సీ చీకటి ఘట్టం ఏ భారతీయుడూ మర్చిపోడు

మొదటి పేజి తరువాయి

ఎమర్జెన్సీ కాలంలో నాటి పాలకులు భారత రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలను పూర్తిగా పక్కనపెట్టారని ప్రధాని మోదీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ సమయంలో ప్రాథమిక హక్కులను కాలరాశారని, పత్రికా స్వేచ్ఛను దారుణంగా అణచివేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులు, సామాజిక కార్యకర్తలు, విద్యార్థులు, చివరికి సామాన్య పౌరులను కూడా అన్యాయంగా జైళ్లలో నిర్బంధించారని ఆరోపించారు. ఆ సమయంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్నే అరెస్టు చేసినట్లుగా అనిపించిందని మోదీ వ్యాఖ్యానించారు. ఎమర్జెన్సీ నాటి భయానక పరిస్థితులను ఏ భారతీయుడూ అంత తేలికగా మరచిపోలేరని ప్రధాని పునరుద్ఘాటించారు. ఆ దుర్మార్గమైన పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ప్రతి ఒక్కరికీ తాను సెల్యూట్ చేస్తున్నానని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడేందుకు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు మొక్కవోని దీక్షతో పోరాటం చేశారని గుర్తుచేశారు. వారి అలుపెరగని పోరాటం వల్లే చివరికి ఎమర్జెన్సీని ఎత్తివేయాల్సి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగంలోని మౌలిక సూత్రాలను మరింత బలోపేతం చేస్తామని, వికసిత భారత్ లక్ష్యాన్ని సాధించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని మోదీ తెలిపారు. పేదలు, అణగారిన వర్గాల ప్రజల కలలను సాకారం చేయడమే తమ ధ్యేయమని అన్నారు. ఈ సందర్భంగా, ఎమర్జెన్సీకి 50 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో 'ది ఎమర్జెన్సీ డైరీస్' పేరుతో తాను ఒక పుస్తకాన్ని తీసుకురాబోతున్నట్లు ప్రధాని మోదీ వెల్లడించారు. ఆర్ఎస్ఎస్ ప్రచారక్‌గా తన ప్రస్థానం, ఎమర్జెన్సీ రోజుల్లో నెలకొన్న క్లిష్ట పరిస్థితులు, తన అనుభవాలను ఆ పుస్తకంలో వివరంగా పొందుపరచనున్నట్లు ఆయన తెలిపారు. ఈ పుస్తకం ద్వారా నాటి చీకటి రోజులకు సంబంధించిన అనేక తెలియని విషయాలు వెలుగులోకి వస్తాయని భావిస్తున్నారు.

ఫోకస్ అనంత తెలుగు దిన పత్రిక

## సంపాదకీయం

# ఎంతకాలం ఈ 'పంచాయతీ'!

## (విశ్లేషణ)

రాష్ట్రాల్లో క్రమం తప్పకుండా అయిదేళ్లకోసారి వచ్చే ఎన్నికల్లో గద్దెనెక్కేవారు పంచాయతీరాజ్ సంస్థల ఎన్నికల విషయంలో మీనమేషాలు లెక్కించటం పరిపాటయింది.దేశంలో దాదాపు అన్ని చోట్లా ఇదే పోకడ. పల్లెసీమల్లో ప్రజాతంత్ర భావన పెంపొందించి, పంచాయతీరాజ్ సంస్థలను స్థానిక ప్రభుత్వాలుగా పనిచేయనివ్వాలని... వాటికవే అభివృద్ధి ప్రణాళికలను స్వతంత్రంగా రూపొందించుకోవటానికి అవకాశమీయాలన్న సంకల్పంతో మూడున్నర దశాబ్దాల క్రితం **73**వ రాజ్యాంగ సవరణ తీసుకొచ్చారు.కానీ ఇప్పటికీ చాలా ప్రభుత్వాలు ఆ సంస్కృతికి పాతరేస్తున్నాయని పార్లమెంటరీ స్థాయీ సంఘం ఇటీవలి నివేదిక ఆందోళన వ్యక్తం చేసింది. గ్రామ పంచాయతీ కాలపరిమితి ముగిసేలోపు లేదా గడువుతీరిన ఆర్నెల్లలోగా ఎన్నికలు పూర్తి చేయాలని రాజ్యాంగంలోని **243** ఈ **(3)** నిర్దేశిస్తోంది. ఎన్నికలు సకాలంలో నిర్వహించని రాష్ట్రాలకు కేంద్రంనుంచి పంచా యతీలకు రావాల్సిన నిధులు ఆగిపోతున్నాయి. పర్యవసానంగా అభివృద్ధి కుంటుపడుతోంది. గ్రామాలు పారిశుద్ధ్య లేమితో, అందువల్ల కలిగే అంటువ్యాధులతో ఇబ్బంది పడుతున్నాయి.పంచాయతీ ఎన్నికలు వాయిదా వేయటానికి రాష్ట్ర ప్రభుత్వాలు వేనవేల సాకులు చెబుతుంటాయి. అందులో రిజర్వేషన్ల నిర్ధారణ ఒకటి. పారదర్శకత పాటించకుండా, నిబంధనలకు విలు వీయకుండా రూపొందించే ఆ రిజర్వేషన్లు ఎటూ వివాదాస్పదంగా మారి న్యాయస్థానాల పరిశీలనకు వెళ్తాయని, దాన్ని సాకుగా చూపి ఎన్నికలు వాయిదా వేయొచ్చని చాలా ప్రభుత్వాలు అనుకుంటున్నాయి. ఈ విషయంలో కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరి అగ్రస్థానంలో ఉంది.ఆఖరుసారి **2006**లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించిన ఆ కేంద్రపాలిత ప్రాంతం ఆ తర్వాతనుంచి ఏదో ఒక కారణం చూపిస్తూ వాయిదాల్లోనే కాలక్షేపం చేస్తోంది. సిగ్గుచేటైన సంగతేమంటే... అక్కడ ఫ్రెంచ్ పాలన సాగినన్నాళ్లు స్థానిక సంస్థలు అద్భుతంగా పనిచేశాయి. అభివృద్ధి పనుల ప్రణాళికలు ఒక క్రమపద్ధతిలో అమలయ్యాయి. తీరా స్వాతంత్ర్యం వచ్చాక ఆ సంస్థలు నీరసించాయి.అధికారంలోకి ఎవరొచ్చినా ఏదో వంకతో వాటి ఎన్నికలు వాయిదా వేస్తూ పోయారు. **1954**లో జరిగిన రిఫరెండమ్ ద్వారా భారత్‌లో విలీనానికి మెజారిటీ ప్రజలు సుముఖత వ్యక్తం చేయగా, **1962**లో అది పూర్తి స్థాయి కేంద్రపాలిత ప్రాంతమైంది. **1968-2024** మధ్య కేవలం ఒకే ఒక్కసారి **2006**లో పంచాయతీరాజ్ ఎన్నికలు జరిగాయి. ఆ ఎన్నికలైనా మద్రాస్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాల పుణ్యమే.అంటే గడిచిన **56** ఏళ్లలో ఒకే ఒక్కసారి మినహా పుదుచ్చేరిలోని **108** పల్లెల బాగోగులు చూసే ప్రజాతంత్ర వ్యవస్థలే లేవన్నమాట! చిత్రమేమంటే... వివిధ అంశాల్లో మొదటి పది స్థానాల్లో నిలిచిన కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు వంటివి కూడా సకాలంలో ఎన్నికలు నిర్వహించటంలో విఫలమయ్యాయి. ఇప్పటికి నాలుగేళ్లుగా కర్ణాటకలో పంచాయతీరాజ్ సంస్థల ఎన్నికలు లేవు.మహారాష్ట్ర మూడేళ్లనుంచీ, అస్సాం, జమ్మూ-కశ్మీర్ వంటివి రెండేళ్లనుంచీ ఎన్నికలు నిర్వహించటం లేదు. తెలంగాణ, తమిళనాడు, ఉత్తరాఖండ్‌లలో గతేడాది ఎన్నికలు జరగాల్సివుంది. బీసీ రిజర్వేషన్లపై తెలంగాణ అసెంబ్లీ సోమవారం ఏకగ్రీవ తీర్మానం చేసింది కనుక త్వరలోనే పంచా యతీ ఎన్నికలకు మార్గం సుగమం అవుతుందని ఆశించాలి.రాజ్యాంగంలో ఎన్ని ఉన్నతాశయాలున్నా ఆచరణ సరిగా లేనప్పుడు అవన్నీ నీరుగారి పోతాయి. అందులో పల్లెసీమల అభివృద్ధికి ఎంతగానో తోడ్పడే పంచాయతీరాజ్ సంస్థలను నిర్లక్ష్యం చేయటం ఒకటి. నిజానికి నిర్దిష్ట కాలంలో సక్రమంగా ఎన్నికలు జరిగేచోట సైతం ఆ సంస్థల పనితీరు ఏమంత ఆశాజనకంగా లేదు. నిధుల విడుదలలో జాప్యం, నాసిరకంగా పనులుండటం, సిబ్బంది కొరత వగైరాలు ఎన్నోవున్నాయి.ఇక మహిళలకు పంచాయతీరాజ్ వ్యవస్థలో పెద్ద పీట వేయాలని **73**వ రాజ్యాంగ సవరణ ప్రతిపాదించింది. అందుకోసం వారికి మూడోవంతు స్థానాలు కేటాయించాలని నిర్దేశించింది. అయితే దీన్ని **50** శాతానికి మార్చాలని మెజారిటీ రాష్ట్రాలు భావించాయి. ఒక లెక్క ప్రకారం **21** రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాలు సగం స్థానాలు మహిళలకు కేటాయించాయి. కానీ విషాదమేమంటే... మహిళల పేరుమీద వారి భర్తలో, తండ్రులో అధికారం వెలగబెడుతున్నారు.ఈ విషయంలో జోక్యం చేసుకుని తగిన చర్య తీసుకోవాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై రెండేళ్ల క్రితం సుప్రీంకోర్టు నిస్సహాయత వ్యక్తం చేసింది. కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ ఈ సంగతి చూడాలని ఆదేశించింది. అటు తర్వాత ఈ సమస్య పరిష్కారానికి ఒక కమిటీ వేశారుగానీ జరిగిందేమీ లేదు. ప్రజా సేవారంగంలో మహిళలు చొరవగా పాల్గొనటా నికి ఉద్దేశించిన విధానం కాస్తా ఇలా దారితప్పుతోంది.దశాబ్దాల తరబడి పంచాయతీరాజ్ సంస్థల ఎన్నికలు వాయిదా వేస్తూ పోవటంవల్ల పల్లె సీమల్లో వర్ధిల్లాల్సిన ప్రజాస్వామిక వాతావరణం లోపిస్తోంది. తమకున్న వనరులేమిటో, తమ అవ సరాలేమిటో సమీక్షించుకుని ఏయే అభివృద్ధి పనులు చేపట్టాలో నిర్ణయించుకోవాల్సిన పంచాయతీ రాజ్ సంస్థలు నిధుల కోసం బేలగా ఎదురు చూస్తున్నాయి.పల్లెల్లో సమస్యలన్నీ అపరిష్కృతంగా ఉండిపోవటంవల్ల ఆ సంస్థలపై ప్రజలకు ఒక రకమైన చిన్నచూపు ఏర్పడుతోంది. అందుకే పార్లమెంటరీ స్థాయీ సంఘం సూచించినట్టు పంచాయతీరాజ్ ఎన్నికలు సకాలంలో జరిగేలా చూడాలి. పుదుచ్చేరి మాదిరి నిరవధికంగా వాయిదాలతో పొద్దుపుచ్చుతూ, పంచాయతీలను నామ మాత్రావశిష్టంగా మార్చే ప్రభుత్వాలను దారికి తీసుకొచ్చేందుకు కొత్త మార్గాలు వెదకాలి.

# టైటానియం గుండె వచ్చేసింది..

# 105 రోజులుగా బతుకుతున్న హృద్రోగి

: "ఇనుములో హృదయం మొలిచెలె" అనే సాంగ్ రజనీకాంత్ రోబో మూవీలో ఉంది. వాస్తవానికి ఇనుములో కాదు.. టైటానియంలో హృదయం మొలిచింది. అవును.. టైటానియంతో కృత్రిమ గుండెను తయారు చేశారు. దీనికి బైవకోర్(%దీఱవాజూ=%) అని పేరు పెట్టారు. ఇది కూడా పిడికెడు సైజులోనే ఉంటుంది. ఆస్ట్రేలియాకు చెందిన డేనియల్ టిమ్స్ ఈ టైటానియం గుండెను తయారు చేశారు. ఈ గుండెల తయారీ కోసం ఆయన బైవకోర్ పేరుతో ఒక కంపెనీని ఏర్పాటు చేశారు. దానికి అమెరికాలోని కాలిఫోర్నియా, ఆస్ట్రేలియాలోని సౌత్ పోర్ట్‌లలో ఆఫీసులు ఉన్నాయి. డేనియల్ టిమ్స్ తండ్రి ఒక ప్లంబర్. 2001లో టిమ్స్ తండ్రికి గుండె సమస్యలు వచ్చాయి. అప్పటి నుంచే డేనియల్ టిమ్స్ టైటానియం గుండె తయారీపై ఫోకస్ పెట్టారు. తన తండ్రి హార్డ్‌వేర్ స్టోర్‌లోకి వెళ్లి పైపులను, వాల్వ్‌లను జత చేయటంతోనే ఈ పనిని మొదలుపెట్టారు. గుండె రక్త ప్రసరణ వ్యవస్థను అనుకరిస్తూ ఎన్నో డిజైన్లు, ప్రయోగాలు చేశారు. చివరికి ప్రపంచంలోనే తొలి టైటానియం గుండె నమూనాను ఆవిష్కరించారు. దీనితో జంతువులపై ప్రయోగాలు సక్సెస్ అయ్యాయి. దీంతో మనుషులపై టెస్ట్ చేస్తున్నారు. అయితే ఈ గుండె ప్రయోగశాలలో గత నాలుగేళ్లుగా పనిచేస్తూనే ఉండటం విశేషం.

**40 ఏళ్ల వ్యక్తి.. 105 రోజులు**

ఆస్ట్రేలియాకు చెందిన 40 ఏళ్ల వ్యక్తికి కొన్ని నెలల క్రితం టైటానియం గుండెను(%ఱ్ఖుఅఱబఎ ఎమ్ఖుతీ%) అమర్చారు. దీనితోనే ఆయన గత 105 రోజులుగా జీవిస్తున్నారు. కృత్రిమ గుండెతో ఆస్పత్రి బయట నెలకుపైగా బతికి తొలి వ్యక్తిగా ఈయన రికార్డును క్రియేట్ చేశారు. ఇప్పటివరకు టైటానియం గుండెను ప్రయోగాత్మకంగా ప్రపంచంలో ఆరుగురికి అమర్చారు. దీన్ని అమర్చుకున్న మరో ఐదుగురు ఆస్పత్రిలో డాక్టర్ల పర్యవేక్షణలో గడిపారు. ఆస్ట్రేలియాకు చెందిన వ్యక్తి మాత్రం టైటానియం గుండెను అమర్చుకున్నాక ఇంటికి వెళ్లిపోయాడు. తన రోజువారీ పనులను హాయిగా చేసుకుంటున్నాడు. ఇటీవలే ఆయనకు ఒక దాత దొరికాడు. దీంతో ఆ దాత అసలు గుండెను తీసి.. ఆయనకు అమర్చారు. లోహపు గుండెను తీసేశారు. టైటానియం గుండెను అమర్చబట్టే.. గుండెను దానం చేసే వ్యక్తి దొరికే వరకు ఆయన బతికారని అంటున్నారు.




**టైటానియం గుండె గురించి..**

టైటానియం గుండె బైవకోర్ విరిగిపోదు. ఇది స్ట్రాంగ్‌గా ఉంటుంది. ఈ గుండెలోని భాగాలేవీ కదలవు. అయస్కాంత ప్రభావంతో తేలే రోటర్ ఒక్కటే కదులుతుంది. టైటానియం గుండెలోని తేలే రోటర్ ఇతర కఠిన ఉపరితలాలను తాకకుండా, రెండు గదుల మధ్య తిరుగుతూ నిరంతరం, తేలికగా రక్తాన్ని పంప్ చేస్తుంది. ఈ గుండె ఎక్కువ కాలం మన్నుతుంది. ఈ గుండెను వాడే క్రమంలో.. కడుపు భాగంలో అమర్చే బ్యాటరీని మాత్రమే మార్చాలి.టైటానియం గుండె బరువు 650 గ్రాములు. 12 ఏళ్ల పిల్లల ఛాతీలోనూ ఇది ఇమిడిపోతుంది. ఈ గుండెలో స్మార్ట్ కంట్రోలర్ ఉంటుంది. ఇది రోగుల పనులు, శ్రమకు అనుగుణంగా రక్త సరఫరాను కంట్రోల్ చేస్తుంది. టైటానియం గుండెను ఇంకా మార్కెట్లో విక్రయాల కోసం అందుబాటులోకి తేలేదు. ప్రపంచవ్యాప్తంగా ఏటా 50 వేల మందికి గుండె మార్పిడి సర్జరీలు అవసరం. అయితే 6వేల కన్నా తక్కువ మందే గుండె మార్పిడి సర్జరీలు చేసుకుంటున్నారు. తీవ్రంగా గుండె దెబ్బతిని ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి టైటానియం గుండె బాగా పనికొస్తుంది.

# అరబ్బుల ఇంటికి.. మన అరటి!

### టన్ను అరటి రూ.20 నుంచి 25 వేలతో కొనుగోలు చేస్తున్న వ్యాపారులు

### హర్షం వ్యక్తం చేస్తున్న అరటి రైతులు


పులివెందులరూరల్: వైఎస్సార్ జిల్లా పులివెందుల అరటి కాసులు కురిపిస్తోంది. దేశ రాజధాని ఢిల్లీలో మంచి డిమాండ్ ఉన్న ఈ అరటి ఇటీవల కాలంలో గల్ఫ్ దేశాలకు ఎగుమతి అవుతూ నాణ్యత విషయంలో తగ్గేదే లేదంటోంది. ఈ ప్రాంతంలో సాగయ్యే అరటికి బయట మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉండడంతో వ్యాపారులు నేరుగా తోటల వద్దకు వస్తున్నారు. ఢిల్లీ మార్కెట్‌కు అనుకూలంగా ఉన్న తోటలను ఎంచుకుని అరటికాయలను కొనుగోలు చేస్తున్నారు. రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి ధరలు నిర్ణయించి కొనుగోలు చేయడం ద్వారా దళారుల బెడద లేకుండా పోయిందని రైతన్నలూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### నియోజకవర్గంలో 10 నుంచి 15వేల ఎకరాల్లో ...

పులివెందుల ననియోజకవర్గ వ్యాప్తంగా 15వేల ఎకరాల్లో అరటి సాగు ఉంటే ఇందులో 10వేల ఎకరాల్లో గెలలు మొదటి కోతకు రానున్నాయి. నియోజకవర్గంలోని పులివెందుల, లింగాల, వేముల, వేంపల్లె మండలాల్లో అధికంగానూ, తొండూరు, సింహాద్రిపురం మండలాల్లో తక్కువగా అరటి సాగు అవుతోంది. ఒకసారి సాగు చేస్తే మూడు పంటలు తీయవచ్చన్న ఉద్దేశంతో రైతులు అరటిని ఎంచుకుంటున్నారు. ఎక్కువగా మే, జూన్, జూలై నెల్లో సాగుచేస్తారు. ఫిబ్రవరి, మార్చి నెలల్లో కోతకు వచ్చేలా సాగు చేయడం ద్వారా ధరలు ఉంటాయని రైతులు అంటున్నారు.

### ఎకరాకు రూ.60వేలు పైనే పెట్టుబడులు

అరటి సాగులో పెట్టుబడులు కూడా అధికం అవుతున్నాయి. ఎకరా సాగు చేయాలంటే రూ.60వేల నుంచి రూ.70వేల వరకు పెట్టుబడులు వస్తున్నాయని రైతులు చెబుతున్నారు. అరటి నాటిన మొదలు గెలలు కోతకు వచ్చే వరకు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. సాగుచేసిన 11 నెలలకు గెలలు కోతకు వస్తాయి. సాగులో పెట్టుబడులు అవుతున్నప్పటికీ ఆదాయం ఉంటుందనే రైతులు అరటిని సాగుచేస్తున్నారు. డ్రిప్పు ద్వారా నీటి తడులతో పాటు ఎరువులు అందించడం ద్వారా నాణ్యమైన అరటి ఉత్పత్తులు అందుతున్నాయి. సాగులో ఎకరాకు 10 నుంచి 15 టన్నుల వరకు దిగుబడులు వస్తున్నాయి. ఒక్కో గెల 10 నుంచి 12 చీప్‌లు వేస్తుందని రైతులు అంటున్నారు.



### వారం రోజుల పాటు అరటి కాయల నిల్వ ...

పులివెందుల నుంచి అరటిని ఢిల్లీకి తరలించాలంటే వారంరోజులు పడుతుంది. పక్వానికి వచ్చిన గెలలను కొట్టి చీపులను వేరుచేస్తారు. ఎలాంటి రసాయనాలు వాడుకుండా వారంపాటు నిల్వ ఉండడంతో ఢిల్లీకి చెందిన వ్యాపారులు పులివెందుల అరటి కొనుగోళ్లకు ఆసక్తి చూపుతున్నారు. ఒక్కోసారి అరటి గెలలను లారీకి లోడ్ చేసి ఢిల్లీకి తరలిస్తారు. ఇక్కడి నుంచి ఢిల్లీకి వెళ్లేసరికి అరటి గెలలు దెబ్బతినవని, కాయలు నాణ్యతగా ఉంటాయని వ్యాపారులు చెబుతున్నారు.

### అరటికాయలను శుద్ధిచేసి ప్యాకింగ్ ...

పులివెందుల నుంచి అరటి కాయలను ఢిల్లీకి తరలించాలంటే శుద్ధి చేసి ప్యాకింగ్ చేయాల్సి ఉంటుంది. దీంతో తోటల వద్దకు కూలీలు వెళ్లి అరటి గెలలు తీసుకువచ్చి చీపులను వేరుచేస్తారు. వీటిని బ్లీచింగ్ పౌడర్ కలిపిన నీటిలో శుద్ధి చేస్తారు. అలా శుద్ధిచేసిన చీపులను అట్టపెట్టెలో కవరు వేసి అందులో అరటి కాయలను ఉంచి ప్యాకింగ్ చేస్తారు. ఒక్కో అట్టపెట్టెలో 15కిలోల చొప్పున అరటికాయలను ప్యాక్ చేస్తారు. తోటల వద్దనే తూకాలు వేసి అట్టపెట్టెలను సీజ్ చేస్తారు. అరటికాయలతో ఉన్న అరటి పెట్టెలను లోడ్ చేసి ఢిల్లీ మార్కెట్‌కు తరలిస్తారు.

### గల్ఫ్ దేశాలకు పులివెందుల అరటి

పులివెందుల ప్రాంతంలో పండిన అరటికి ఢిల్లీ మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంటుంది. ఎక్కువగా ఈ సీజన్‌లోనే ఇక్కడ అరటి కాయలను తరలిస్తారు. నెలకు 10నుంచి 15వేల టన్నుల మేర కాయలు ఢిల్లీ మార్కెట్‌తో పాటు గల్ఫ్ దేశాలు అరబ్, ఇరాక్, ముంబై తదితర ప్రాంతాలకు వెళ్తాయి. ఇక్కడ పండించిన అరటి నాణ్యతుగా ఉండడం, వారం రోజుల పాటు నిల్వ ఉండడం వల్ల ఢిల్లీ మార్కెట్‌తో పాటు ఇతర గల్ఫ్ దేశాల్లో డిమాండ్ ఉంటుంది. - రామమల్లేశ్వరరెడ్డి, అరటి రైతు

# బట్టమేక.. కష్టాల కేక

### కనుమరుగవుతున్న గ్రేట్ ఇండియన్ బస్టర్డ్ పక్షులు

### దేశవ్యాప్తంగా తగ్గిపోయిన సంఖ్య

### ప్రస్తుతం 150 మాత్రమే ఉన్నట్టు నిర్ధారణ

### నంద్యాల జిల్లా రోళ్లపాడు అభయారణ్యంలోనూ కనిపించని ఉనికి

### గడ్డి భూములు కుచించుకుపోవడంతో చెదిరిపోయిన ఆవాసాలు

### కృత్రిమ గర్భధారణ ద్వారా బట్టమేక సంతతి వృద్ధికి ప్రయత్నాలు

పొడవైన తెల్లటి మెడ.. దాని చుట్టూ తెలుపు-నలుపు ఈకల హారం.. బంగారు/గోధుమ వర్ణపు వీపు.. తలపై నల్లని టోపీతో ఇట్టే ఆకర్షించే రూపం బట్టమేక పక్షుల సొంతం. విమానం మాదిరిగా నేలపై పరుగులు తీసి గాల్లోకి లేచి.. స్థిమితంగా.. లయబద్ధంగా విశాలమైన రెక్కలు కదిలిస్తూ గగన విహారం చేయడం వీటి ప్రత్యేకత.

అమరావతి: అరుదైన బట్టమేక పక్షులు (గ్రేట్ ఇండియన్ బస్టర్డ్) మన దేశంలో అంతరించిపోయే స్థితికి చేరాయి. కొన్నేళ్లుగా చాలాచోట్ల వీటి జాడ కనిపించడం లేదు. 2008లో రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో 300 బట్టమేక పక్షులు ఉండగా.. ప్రస్తుతం వాటిసంఖ్య దేశవ్యాప్తంగా 150కి పడిపోయినట్టు తేలింది. వాటిలోనూ ఎక్కువ పక్షులు రాజస్థాన్‌లోనే ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా 20కిపైగా బట్టమేక పక్షి జాతులు ఉండగా.. మన దేశంలో 4 జాతులున్నాయి. వాటిలో మన రాష్ట్రంలో కనిపించేవి ఇంకా అరుదైన జాతి పక్షులు.

### మీటరు పొడవు.. 15 కిలోలకు పైగా బరువు

బట్టమేక పక్షుల్లో అత్యంత బలిష్టమైనవి మన ప్రాంతంలోనే ఉండేవి. ఈ పక్షి మీటరు పొడవు, 15 నుండి 20 కిలోల బరువు, పొడవాటి మెడ కలిగి ఉంటుంది. వీటిసంతతి చాలా అరుదుగా వృద్ధి చెందుతూ కేవలం ఏడాదికి ఒక గుడ్డు మాత్రమే పెట్టి దట్టమైన పొదల్లో 27 రోజులపాటు పొదుగుతుంది. దీని జీవిత చక్రం సుమారు 12 ఏళ్లు. ఒక్కో ఆడ పక్షి జీవిత కాలంలో కేవలం ఐదారు గుడ్లు మాత్రమే పెడతాయి. ఏవి దొరికినా తిని కడుపు నింపుకోవడం వీటి ప్రత్యేకత. ధాన్యం గింజలు, పంటల కోత తర్వాత మిగిలిన మోళ్లు, వేళ్లు, పొలాల్లోని మిడతలు, పురుగులు, జెర్రులు, బల్లులు, తొండలు వంటివి వీటి ఆహారం. ఎగిరే పక్షుల్లో రెండవ అతి భారీ పక్షులుగా గుర్తింపు పొందినా.. నివాసానికి అనుకూల వాతావరణం లేక అంతరించిపోతున్నాయి.



### సంరక్షణ చర్యలున్నా.. ప్రయోజనం సున్నా

మన దేశంలో కనిపించే అత్యంత అరుదైన బట్టమేక పక్షి జాతుల సంరక్షణకు చర్యలు తీసుకుంటున్నా ప్రయోజనం కలగడం లేదు. వీటికోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సంరక్షణ కేంద్రాల్లోనూ వాటి జాడ అరుదుగా మాత్రమే కనిపిస్తోంది. గత ఏడాది కర్ణాటకలోని బళ్లారి సమీపాన సిరిగుప్పలో రెండు, మహారాష్ట్ర లోని బీదర్‌లో ఒకటి కనిపించినట్టు అటవీ శాఖ నిర్ధారించింది. ఆ తర్వాత వీటి జాడ ఎక్కడా కానరాలేదు. మన రాష్ట్రంలోనూ వీటి కోసం నంద్యాల జిల్లా నందికొట్కూరు సమీపంలోని రోళ్లపాడులో 600 హెక్టార్లలో బట్టమేక పక్షుల అభయారణ్యాన్ని ఏర్పాటు చేశారు. కొన్నేళ్లుగా అక్కడ కూడా ఈ పక్షులు కనిపించడంలేదు. వేటగాళ్ల ఉచ్చులకు బలైపోవడం, ఆవాసాలు తగ్గిపోవడం, ఎగిరే సమయంలో గాలి మరలు, విద్యుత్ లైన్లకు తగిలి మృత్యువాత పడటం, వాహనాల రణగొణ ధ్వనులే ఇవి అంతరించిపోవడానికి ప్రధాన కారణాలని వన్యప్రాణుల నిపుణులు చెబుతున్నారు.

### గడ్డి భూములు తగ్గిపోవడంతో..

పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో గడ్డి భూముల పాత్ర కీలకం. బట్టమేకల పక్షుల ఉనికి పర్యావరణానికి మేలు చేసే గడ్డి భూములపైనే ఆధారపడి ఉంది. విశాలమైన గడ్డి మైదానాలే వాటి ఆవాసాలు. అందుకే బట్ట మేక పక్షులను గడ్డి భూముల జీవనాడిగా చెబుతారు. ఈ భూములు పశువులకు మేత అందించడంతోపాటు పశువులపై ఆధారపడి జీవించే జాతుల మనుగడకు ప్రధానమైనవి. వాతావరణంలో ప్రాణవాయువును పెంచేందుకు ఇవి ఎంతగానో దోహదపడతాయి. తద్వారా పర్యావరణం, జీవ వైవిధ్య పరిరక్షణలో కీలకపాత్ర పోషిస్తాయి. ఆయా ప్రాంతాల్లో నీటి ప్రవాహాన్ని గడ్డి భూములు క్రమబద్ధీకరిస్తాయి. అలాంటి గడ్డి భూములు తగ్గిపోతుండడం బట్టమేక పక్షులు అంతరించి పోతుండటానికి ప్రధాన కారణమైంది. మన దేశంలో 2005 నుంచి 35 శాతం మేర గడ్డి భూములు తగ్గిపోయినట్టు అంచనా. వ్యవసాయ విస్తరణ, పశువుల మేత ఎక్కువవడం, భూముల నిర్వహణ సరిగా లేకపోవడంతో జీవ వైవిధ్యం కోల్పోయి గడ్డి భూములు క్షీణిస్తున్నాయి. గతంలోని గడ్డి భూములు ప్రస్తుతం బంజరు భూములుగా మారిపోయాయి. ఫలితంగా ఆవాసాలు లేక బట్టమేక పక్షులు అంతరించిపోతున్నాయి.


### కృత్రిమ గర్భధారణపైనే ఆశలు

బట్టమేక పక్షుల పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ ప్రకటించింది. ఇందులో భాగంగా ఈ పక్షులను మళ్లీ పునరుద్ధరించే చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. వాటికోసం సురక్షితమైన గడ్డి మైదానాలను సృష్టించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు సూచిస్తోంది. కృత్రిమ గర్భధారణ ద్వారా బట్టమేక పక్షి పిల్లలను పుట్టించి.. గడ్డి భూముల్లో వదలాలని నిపుణులు సూచిస్తున్నారు. రెండేళ్ల క్రితం రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లోని జాతీయ పరిరక్షణ పెంపక కేంద్రం (నేషనల్ కన్జర్వేషన్ బ్రీడింగ్ సెంటర్) కృత్రిమ గర్భధారణ ద్వారా బట్టమేక పక్షుల్ని పునరుద్ధరించింది. వాటిని గడ్డి మైదానాల్లో వదిలి సంరక్షించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. అవి ఎంతమేరకు సఫలీకృతం అవుతాయో వేచి చూడాలి.

ఫోకస్ అనంత
Postal Registration No. ATP/83/2022-24
email : anantha.atp123@gmail.com
తెలుగు దిన పత్రిక



# నేటితో ఎమర్జెన్సీకి 50 ఏళ్లు.. ప్రత్యేక పుస్తకాన్ని విడుదల చేసిన మోడీ




**న్యూఢిల్లీ,:** దేశంలో ఎమర్జెన్సీ విధించి నేటితో 50 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఆనాడు ఎదురైనా పరిస్థితులు, ఇబ్బందులపై 'ది ఎమర్జెన్సీ డైరీస్' పేరుతో ప్రత్యేక పుస్తకాన్ని తీసుకొస్తున్నట్లు ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ ట్విట్టర్ ద్వారా మోడీ వెల్లడించారు. అత్యవసర పరిస్థితి అమల్లో ఉన్నప్పుడు తాను ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా ఉన్నట్లు తెలిపారు. ఆ సమయంలో తన ప్రయాణం ఎలా సాగిందో డైరీలో ఉందని చెప్పుకొచ్చారు. ఎమర్జెన్సీ కాలంలో చాలా మందికి అనుభవాలు ఉన్నాయని.. ఎన్నో కుటుంబాలు బాధపడ్డాయని గుర్తుచేశారు. ఆనాటి పరిస్థితుల్ని యువతకు అవగాహన కల్పించాలని కోరారు. చీకటి రోజులను సోషల్ మీడియా ద్వారా పంచుకోవాలని ప్రధాని పిలుపునిచ్చారు. దేశ చరిత్రలో 1975 నుంచి 1977 వరకు చీకటి రోజులుగా మోడీ అభివర్ణించారు. ఆనాటి పరిస్థితులపై మోడీ తొలి రాజకీయ జీవితంపై బ్లూక్రాఫ్ట్ డిజిటల్ ఫౌండేషన్ "ది ఎమర్జెన్సీ డైరీస్-ఇయర్స్ దట్ ఫోర్జ్ ఎ లీడర్" పేరుతో కొత్త పుస్తకాన్ని ఆవిష్కరించింది. ది ఎమర్జెన్సీ డైరీస్‌లో మోడీ వ్యక్తిగత జీవితం.. రాజకీయ ప్రస్థానం.. రాజకీయ నిరంకుశత్వాన్ని ప్రతిఘటించడంలో.. ప్రజాస్వామ్యాన్ని రక్షించడంలో మోడీ పాత్ర ఏంటి? అన్న విషయాలు ఈ పుస్తకంలో పొందిపరిచారు. దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ హయంలో ఎమర్జెన్సీని ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా మోడీ ఎలా ఎదుర్కొన్నారో.. వాటి గురించి వివరణాత్మకంగా పుస్తకంలో ఉన్నాయని బ్లూక్రాఫ్ట్ డిజిటల్ ఫౌండేషన్ వెల్లడించింది. ఇక మోడీతో సన్నిహితంగా మెలిగిన వ్యక్తుల అభిప్రాయాలను కూడా ఇందులో పొందిపరిచారు. దేశంలో అత్యంత ప్రభావవంతమైన వ్యక్తి గురించి ఇలా పుస్తకం ముద్రించడం మొదటి ప్రయత్నంగా పేర్కొంది.

# హైకోర్టు కీలక తీర్పు.. స్థానిక సంస్థల ఎన్నికలకు లైన్ క్లియర్..!





**హైదరాబాద్, :** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై నెలకొన్న అనిశ్చితిని తొలగించేలా.. రాష్ట్ర హైకోర్టు కీలక తీర్పును వెల్లడించింది. సెప్టెంబర్ 30లోగా తప్పనిసరిగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాల్సిందిగా రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని హైకోర్టు ఆదేశించింది. గత కొంతకాలంగా గ్రామ పంచాయతీలు, మండల, జిల్లా పరిషత్ స్థానాలకు ఎన్నికలు జరగకపోవడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్త పరుస్తున్నారు. ఈ అంశంపై ఆరుగురు మాజీ సర్పంచులు హైకోర్టును ఆశ్రయించారు. వారు దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన అనంతరం హైకోర్టు ఈ తీర్పును వెల్లడించింది. అయితే, రాష్ట్ర ప్రభుత్వ తరపున న్యాయవాదులు రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేయడానికి కనీసం మరో 30 రోజుల గడువు అవసరం అని తెలపడంతో హైకోర్టు ఆ అభ్యర్థనని పరిగణనలోకి తీసుకుంది. దీనితో రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తయిన తర్వాత, ఎన్నికల నిర్వహణకు మరో 60 రోజులు కావాలన్న రాష్ట్ర ఎన్నికల సంఘం అభ్యర్థనకు కూడా కోర్టు అంగీకారం తెలిపింది. దీనివల్ల కలిపి గరిష్ఠంగా 90 రోజుల లోపుల ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. దీనితో, 2024 సెప్టెంబర్ 30వ తేదీ లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై పడనుంది. స్థానిక పాలన లోపిస్తున్న పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని, ప్రజాప్రతినిధులు లేని పాలన వల్ల గ్రామీణాభివృద్ధి ఇబ్బందిగా మారుతుందని పిటిషనర్లు కోర్టును ఆశ్రయించారు. తమ గ్రామాలలో నూతన అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోవడం, పథకాల అమలు జాప్యం కావడం వల్ల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని వారు కోర్టుకు విన్నపించుకున్నారు.

## ఇరాన్ అణు స్థావరాలు ధ్వంసం చేశాం.. గౌరవంగా ఉందన్న ట్రంప్



**న్యూఢిల్లీ,:** ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ప్రస్తుతం శాంతి వాతావరణం నెలకొంది. మంగళవారం నుంచి ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చింది. తాజాగా ఇదే అంశంపై ట్రంప్ స్పందించారు. ఇరు దేశాల మధ్య యుద్ధాన్ని ఆపగలిగినందుకు సంతోషంగా ఉందని చెప్పారు. ఇక ఇరాన్ అణు కేంద్రాలను ధ్వంసం చేయడం తనకు లభించిన గొప్ప గౌరవంగా చెప్పుకొచ్చారు. యుద్ధం ఆపాలని ఇరాన్-ఇజ్రాయెల్ దేశాలు కోరాయని.. ఇరాన్ అణు కేంద్రాలు ధ్వంసం చేశాకే.. యుద్ధాన్ని ఆపినట్లు ట్రంప్ చెప్పారు. ఈ మేరకు తన సోషల్ మీడియా ఖాతాలో రాసుకొచ్చారు. ఇక నాటో సదస్సుకు వెళ్తుండగా ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌లో నాయకత్వ మార్పు గురించి స్పందిస్తూ అలా జరగాలని కోరుకోవడం లేదని చెప్పారు. అన్ని సమస్యలు త్వరలోనే సద్దుమణుగుతాయని.. పాలన మారితే గందరగోళ పరిస్థితులు నెలకొంటాయని అభిప్రాయపడ్డారు. ఇక టెహ్రాన్‌లో అణు కేంద్రాలను ధ్వంసం చేయడంలో అమెరికా విఫలమైందంటూ వచ్చిన మీడియా కథనాలపై ట్రంప్ రుసరుసలాడారు. ఈ వార్తలన్నీ నకిలీ వార్తలని.. ఇరాన్‌లో పూర్తిగా అణు కేంద్రాలు ధ్వంసం అయినట్లుగా ట్రంప్ తన సోషల్ మీడియా ఖాతాలో పేర్కొన్నారు. చరిత్రలో అత్యంత విజయవంతమైన సైనిక దాడులను కించపరుస్తారంటూ ట్రంప్ మండిపడ్డారు. అధ్యక్షుడ్ని కించపరిచే ప్రయత్నం చేస్తున్నారంటూ వైట్‌హౌస్ కూడా ఖండించింది. ఇదిలా ఉంటే టెహ్రాన్ అణు కేంద్రాలను నాశనం చేయలేదని అమెరికా నిఘా వర్గాలు కూడా భావిస్తున్నట్లు సమాచారం. కానీ ట్రంప్ మాత్రం ధ్వంసం అయ్యాయంటూ చెప్పుకుంటున్నారు. దీనిపై భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య 12 రోజుల పాటు యుద్ధం సాగింది. మధ్యలో అమెరికా జోక్యం చేసుకుని ఇరాన్ అణు కేంద్రాలపై దాడి చేసింది. మంగళవారం ఇరు దేశాలు కాల్పుల విరమణకు అంగీకరించినట్లు ట్రంప్ ప్రకటించారు. అనంతరం ఇరాన్ క్షిపణి ప్రయోగించింది. దీంతో నలుగురు చనిపోయారు. ప్రతి దాడులు చేస్తామని ఇజ్రాయెల్ ప్రకటించగా.. అలాంటిదేమీ లేదని ఇరాన్ ఖండించింది. మొత్తానికి ఇరు దేశాల మధ్య శాంతి వాతావరణం నెలకొంది. ఇక దక్షిణ గాజాలో జరిగిన ఆపరేషన్‌లో ఏడుగురు ఇజ్రాయెల్ సైనికులు చనిపోయినట్లు ఐడీఎఫ్ బుధవారం తెలిపింది.

# 4013 ఫోన్ నెంబర్లను ట్యాపింగ్.. ఫోన్ ట్యాపింగ్ కేసులో విస్తుపోయే నిజాలు..!




**హైదరాబాద్, :** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. 2023 నవంబర్ 15 నుంచి నవంబర్ 30 వరకు భారీగా ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు అధికారులు వెల్లడించారు. ఇందులో భాగంగా 4013 ఫోన్ నెంబర్లను ట్యాపింగ్ చేసింది ప్రణీత్ రావు అండ్ టీమ్. వీరిలో 618 మంది పొలిటికల్ లీడర్ల ఫోన్ ట్యాపింగ్ జరిగిందని సమాచారం. ఈ 618 మందిలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ఐఏఎస్, ఐపీఎస్ , పారిశ్రామిక వేత్తలు, జర్నలిస్ట్ లకు సంబంధించినట్లుగా తెలుస్తోంది. ఇందులో ముఖ్యంగా రేవంత్ రెడ్డి ఆయన కుటుంబ సభ్యులు, బండి సంజయ్ కుటుంబ సభ్యులు, ఈటెల రాజేందర్ ఆయన కుటుంబ సభ్యులు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి కుటుంబ సభ్యుల తొ పాటు అనుచరుల ఫోన్లు ట్యాప్ అయినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో త్వరలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మైనం పల్లి హనుమంత్ రావు, మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం, మర్రి శశిధర్ రెడ్డి, బిఆర్ఎస్ నేతలు, మాజీ ఎమ్మెల్యేలు, పద్మా దేవేందర్ రెడ్డి , మర్రి జనార్ధన్ రెడ్డి, తాటి కొండ రాజయ్యలకు సిట్ నోటీస్ ఇవ్వనుంది. అలాగే ఐఏఎస్ లు రోనాల్డ్ రాస్, గౌతంల ఫోన్లు సైతం ట్యాపింగ్ జరిగినట్లు తెలుస్తోంది. ఈ కేసులో భాగంగా ఇప్పటివరకు 228 మంది స్టేట్మెంట్ రికార్డింగ్ లు పూర్తి చేసారు అధికారులు.

# యురేనియంను దాచేసింది!

## దాంతో 10 అణుబాంబులను తయారుచేసే ఛాన్స్

## 16 ట్రక్కుల్లో తరలించిందా?

## బంకర్ బస్టర్ దాడులకు ముందే యురేనియంను తీసుకెళ్లారా?

## ఉపగ్రహచిత్రాలతో మొదలైన కొత్త అనుమానాలు

## ప్రపంచవ్యాప్తంగా అణుభయాలను పెంచేస్తున్న ఇరాన్



గుట్టుచప్పుడుకాకుండా వేల కేజీల బరువైన బంకర్ బస్టర్ బాంబులేసి పర్వతగర్భ ఫోర్డో అణుకేంద్రాన్ని నాశనంచేశానని అమెరికా ఆనందపడేలోపే తాజా ఉపగ్రహ చిత్రాలు కొత్త భయాలను మోసుకొచ్చాయి. దాడులు ఖాయమన్న అంచనాతో ఇరాన్ సైన్యం ముందుగానే ఆ అణుకేంద్రం నుంచి వందల కేజీల అత్యంతశుద్ధమైన యురేనియంను అక్కడి నుంచి వేరే చోటుకు తరలించిందన్న వార్త ఇప్పుడు సంచలనం సృష్టిస్తోంది. ఎంతో కష్టపడి శుద్ధిచేసిన యురేనియంను గాల్లో దీపంలా అలా అణుకేంద్రంలో నిర్లక్ష్యంగా వదిలేసేంత అమాయకత్వం ఇరాన్‌కు లేదని, ఎంతో తెలివిగా యురేనియం నిల్వలను వేరే చోటుకు తీసుకెళ్లిందని వార్తలు వెలువడ్డాయి. ఈ వార్తలకు బలంచేకూరేలా అమెరికా వైమానిక దాడులకు ముందే న్యూక్లియర్ సెంటర్‌కు కొన్ని భారీ ట్రక్కులు వచ్చి వెళ్లినట్లు తాజా ఉపగ్రహ చిత్రాల్లో స్పష్టంగా కనిపిస్తోంది. ఇవేం తెలీకుండానే యురేనియంలేని న్యూక్లియర్ కేంద్రంపై అమెరికా హడావిడిగా బాంబులేసిందని కొందరు చెబుతున్నారు.

### పక్కా ప్రణాళికతో..

చిన్నని స్థూపాకార ఉక్కు బ్యారెళ్లలో 400 కేజీల అత్యంత శుద్ధ యురేనియంను ఫోర్డో యురేనియం శుద్ధి కర్మాగారం నుంచి ఇరాన్ రహస్య ప్రాంతానికి తరలించిందని వార్తలొచ్చాయి. ఈ చిన్న బ్యారెళ్లను తర్వాత చిన్న వాహనాల్లోకి మార్చి తరలించవచ్చు. కారు డిక్కీలో పెట్టి ఎవ్వరికీ అనుమానం రాకుండా ఎక్కడికైనా తీసుకెళ్లొచ్చు. 400 కేజీల యురేనియంతో దాదాపు 10 అణుబాంబులను తయారుచేయొచ్చు. అణుకేంద్రంలో ఉండాల్సిన ఈ పేలుడు పదార్థం ఇప్పుడు లేదని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, అంతర్జాతీయ అణు ఇంధన ఏజెన్సీ చీఫ్ రఫేల్ మారియానో గ్రస్సీ సైతం ధృవీకరించినట్లు తెలుస్తోంది. కాల్పుల విరమణ ఒప్పందం తర్వాత శాంతిచర్చలకు సిద్ధమైతే, తమ వద్ద యురేనియం నిల్వలు ఉన్నాయని బెదిరించి ఇరాన్ తన డిమాండ్లను సాధించే వీలుంది. " చర్చల సమయంలో ఇరాన్ ఇదే విషయాన్ని ప్రధానంగా ప్రస్తావించి తమ డిమాండ్లు నెరవేరాలని కోరవచ్చు. ఈ సమస్యకు పరిష్కారం వెతకాల్సి ఉంది. ఏదేమైనా బాంబులు పేల్చి మేం వాళ్ల యురేనియం శుద్ధి కేంద్రాలను నాశనంచేశాం. ఇప్పట్లో ఇరాన్ మళ్లీ అణుశుద్ధిని మొదలుపెట్టడం అసాధ్యం" అని ఏబీసీ వార్తాసంస్థతో జేడీ వాన్స్ చెప్పారు. ఈ అంశంపై రఫేల్ మారియానో సీఎన్ఎన్, ది న్యూయార్క్ టైమ్స్ వార్తాసంస్థలతో మాట్లాడారు. "ఇందులో దాచాల్సిందేమీ లేదు. అంతా బహిరంగ రహస్యమే. తమ యురేనియం నిల్వలను కాపాడుకునే దమ్ము తమకు ఉందని ఇరాన్ ఇప్పటికే ప్రకటించింది. అయితే ఆ యురేనియంతో అణుబాంబును తయారుచేయడం కుదరదు. కనిపించకుండా పోయిన యురేనియం శుద్ధత కేవలం 60 శాతమే. 90 శాతం శుద్ధత ఉంటేనే అణుబాంబుకు అక్కరకొస్తుంది. దాడులకు ఒక వారం ముందు అణు ఇంధన ఏజెన్సీ పర్యవేక్షణ బృంద సభ్యులు ఇస్ఫహాన్ అణుకేంద్రానికి వెళ్లినప్పుడు అక్కడ యురేనియం నిల్వలను చూశారు" అని రఫేల్ వెల్లడించారు.

### ఆ 16 ట్రక్కులు ఎక్కడ?

ఫోర్డో భూగర్భ అణుకేంద్రం ముఖద్వారం వద్దకు దాడులకు ముందు 16 పటిష్టమైన ట్రక్కులు వచ్చినట్లు మాక్సార్ టెక్నాలజీస్ సంస్థ వారి ఉపగ్రహ చిత్రాల్లో స్పష్టంగా కనిపిస్తోంది. ట్రక్కుల నిండా ఏవో బ్యారెళ్లను నింపి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. ఆ ట్రక్కులు ఇప్పుడు ఎక్కడున్నాయో ఎవరికీ తెలీదు. అయితే ట్రక్కులపై అమెరికా నిఘా వర్గాలు ఓ కన్నేశాయని, ట్రంప్ అనుమతి వచ్చాక వాటిపై దాడులుచేసేందుకు అమెరికా సేనలు సిద్ధంగా ఉన్నట్లు అంతర్జాతీయ మీడియాతో మరో కథనం వెలువడింది.

# విరమణ... నిజంగానా?!



ఎప్పటిలాగే అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ బహుపాత్రాభినయంతో అందరినీ మెప్పిస్తున్నారు. పశ్చిమాసియాలో అమెరికా సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇరాన్ దాడులు సాగించిన కొన్ని గంటలకే ఇరాన్-ఇజ్రాయెల్ కాల్పుల విరమణకు అంగీకరించాయని, దాన్ని తాము స్వాగతిస్తున్నా మని మంగళవారం మధ్యాహ్నం ట్రంప్ ప్రకటించారు. దీనికి ఇరాన్ సానుకూలంగా స్పందించినా ఇజ్రాయెల్ మౌనం పాటించింది. ట్రంప్ ప్రకటించిన కాసేపటికే ఇరాన్ రాజధాని టెహ్రాన్‌పై అది బాంబుల వర్షం కురిపించింది. రెండు దేశాలూ పరస్పరం 'ఎందుకో కూడా తెలియని' విధంగా కాల్పుల విరమణ ఒడంబడికను ఉల్లంఘిస్తున్నాయని ట్రంప్ నిందించి తన 'తటస్థతను' చాటు కున్నారు! ఇంతకూ కాల్పుల విరమణ నిజమేనా? ఒక సమాచారం ప్రకారం ఖతార్‌లోని అమెరికా స్థావరంపై ఇరాన్ క్షిపణులు ప్రయోగించాక ట్రంప్ చొరవ తీసుకుని ఇరాన్‌తో మాట్లాడి కాల్పుల విరమణకు ఒప్పించమని ఖతార్‌ను కోరారు. ఖతార్ తీసుకొచ్చిన ప్రతిపాదనకు ఇరాన్ అంగీకారం తెలిపింది. ఇరాన్ ఈ సంగతి బాహాటంగానే చెప్పింది. కాల్పుల విరమణ గురించి ట్రంప్ బతిమా లుకున్నారని వెల్లడించింది. అయితే ట్రంప్ ప్రకటన తర్వాత కాసేపటికే దాడులకు దిగడాన్నిబట్టి ఇజ్రాయెల్‌కు ఈ పరిణామం ససేమిరా ఇష్టం లేదని బోధపడుతోంది. యుద్ధం ఆపటం సులభ మేమీ కాదు. కాల్పుల విరమణ ప్రకటనకూ, దాని ఆచరణకూ మధ్య గంటలు మాత్రమే కాదు... రోజుల వ్యవధి కొనసాగటం రివాజే. మొన్న భారత్-పాక్‌ల మధ్య కాల్పుల విరమణ ఒప్పంద మైనా, రష్యా-ఉక్రెయిన్‌ల కాల్పుల విరమణ అయినా ఈ సంగతే చెబుతాయి. యుద్ధానికి ముందు నెల నుంచి ట్రంప్ ఇరాన్‌కు రోజువారీ హెచ్చరికలు జారీచేస్తూ వచ్చారు. అణు ఒప్పందంపై మొండి పట్టుదలకు పోతే దేశం సర్వనాశనమవుతుందని బెదిరించారు. ఆఖరికి ఒకపక్క ఇరాన్ అమెరికాతో చర్చలు సాగిస్తుండగానే పన్నెండు రోజుల క్రితం ఇజ్రాయెల్ ఎలాంటి కవ్వింపూ లేకుండా ఆ దేశంపై దాడులు సాగించి ఇరాన్ సైనిక దళాల చీఫ్‌లు ఇద్దరినీ, అణు శాస్త్రవేత్తలతోసహా పలువురినీ హత్య చేసింది. ఇది తప్పని చెప్పాల్సిన ట్రంప్... ప్రతీకార దాడులకు దిగితే ఖబడ్దార్ అంటూ తిరిగి ఇరాన్‌నే హెచ్చరించారు. ఆఖరికి శనివారం అర్ధరాత్రి దాటాక అమెరికా తానే రంగంలోకి దిగి బంకర్ బస్టర్ బాంబులతో ఇరాన్‌లో మూడు అణు స్థావరాలను ధ్వంసం చేశామని ప్రకటించింది. ఇంతా అయినాక హఠాత్తుగా ట్రంప్ కొత్త రాగం అందుకున్నారు. ఏకపక్ష యుద్ధం ప్రారంభానికి పూర్వమే ఇరాన్ బలహీనతలు బయటపడ్డాయి. దశాబ్దాల ఆంక్షలతో అన్నివిధాలా దెబ్బతిన్న దేశం మెరుగ్గా ఉండగలదని ఎవరూ భావించలేరు. ఒకపక్క నేరుగా అమెరికా, ఇజ్రాయెల్ కుటిలత్వం తెలుస్తున్నా మిత్రులనుకున్నవారు కూడా ఖండించ టానికి సిద్ధపడకపోవటం... అండగా ఉండగలవని భావించిన రష్యా, చైనాలు ప్రకటనలకే పరిమితం కావటం, గల్ఫ్ దేశాలు నామమాత్రంగా ఖండించి ఊరుకోవటం ఇరాన్ ఆత్మస్థైర్యాన్ని దెబ్బ తీసి ఉంటాయి. అణు ఒప్పందానికి సిద్ధపడతామని ప్రకటించి ఆ దిశగా అడుగులేస్తున్న దేశం ప్రపంచంలో ఇలా ఏకాకిగా మిగిలిపోవటం వర్తమాన విషాదం. యుద్ధం పర్యవసానంగా ఇరాన్‌లో పలు దేశాల పెట్టుబడులు దెబ్బతింటాయి. పైగా ప్రపంచానికి పెద్ద పోలీసుగా వ్యవహరిస్తూ తాము చెప్పిందే ఒప్పందమని ఒత్తిడి తెచ్చే ధోరణి రేపన్నరోజు ఎవరికైనా ముప్పే. ఇజ్రాయెల్ దగ్గర... ఆ మాటకొస్తే పశ్చిమాసియాలో అణుబాంబుల జాడలేకపోతే, ఇరాన్ మాత్రమే ఆ పని చేస్తే దాన్ని నియంత్రించటంలో హేతుబద్ధత ఉన్నదని నమ్మినా తప్పుబట్టనవసరం లేదు. కానీ అసలు అమెరికా, రష్యా మొదలుకొని ఏకపక్ష యుద్ధాలతో అందరూ తమ బాధ్యతారాహిత్యాన్ని బయటపెట్టుకుంటుండగా ఒక్క ఇరాన్ మాత్రమే ధూర్త దేశమని ఎందుకు భావించాలి? ఇంతకూ ట్రంప్ హఠాత్తు నిర్ణయం వెనకున్న కారణాలేమిటి? సైనిక స్థావరంపై దాడి చేస్తున్నా మని ఇరాన్ ముందస్తు సమాచారం ఇవ్వటం, అందుకు అనుగుణంగా అమెరికా తన సైనికుల్ని తరలించటంతోపాటు క్షిపణుల్ని కూల్చే ఏర్పాటు చేసుకోవటం సాధ్యమైంది. ఒకే ఒక్కటి పేలినా దానివల్ల నష్టం లేదు. అది ట్రంప్‌కు నచ్చినట్టుంది. దానికితోడు ఆయన అందలం ఎక్కటంలో కీలకపాత్ర పోషించిన 'మాగా' ఈ యుద్ధంపై చీలిపోయింది. గట్టి మద్దతుదారైన స్టీవ్ బెనన్ లాంటివారు సైతం ట్రంప్‌ను తప్పుబట్టారు. ఆ ఒత్తిళ్ల మాటెలావున్నా యూరప్ నుంచి వస్తున్న వార్తలు అమెరికాను భయపెట్టి ఉండాలి. అమెరికా తర్వాత బంగారం నిల్వల్లో రెండు, మూడు స్థానాల్లో ఉన్న జర్మనీ (3,352 టన్నులు), ఇటలీ (2,452 టన్నులు) ఆ నిల్వల్లో మూడోవంతు భాగాన్ని అమెరికా ఫెడరల్ రిజర్వ్‌లో ఉంచాయి. దాన్ని వెనక్కుతేవాలని ఆ దేశాల్లో డిమాండ్లు బయల్దేరాయి. నిల్వల విలువ 24,500 కోట్ల డాలర్ల పైమాటే. ఫెడరల్ రిజర్వ్ స్వతంత్రతను దెబ్బతీసేలా ట్రంప్ వ్యవహరించటం, ప్రపంచాన్ని అస్థిరపరిచే నిర్ణయాలు తీసుకోవటం తదితర కారణాల వల్ల అమెరికాలో బంగారం ఉంచటం సురక్షితం కాదని విపక్షాలు వాదిస్తున్నాయి. అది ఆచరణ రూపందాలిస్తే అమెరికా ఆర్థికవ్యవస్థ మరింత కుంగిపోవటం ఖాయం. పైగా లండన్‌తో పాటు ప్రపంచంలోనే కీలకమైన బంగారం కేంద్రంగా వెలిగిపోతున్న న్యూయార్క్ కళ అడుగంటు తుంది. అందుకే ట్రంప్ పునరాలోచనలో పడ్డారా? లేక ముందస్తు సమాచారం ఇచ్చిన ఇరాన్ 'మంచితనం' నచ్చిందా? మొత్తానికి అగ్ని గుండం కాబోతున్న పశ్చిమాసియాలో సామరస్య గాలులు వీచటం ఆహ్వానించదగ్గది. ఇది పూర్తి స్థాయిలో సాకారం కావాలని ఆశించాలి.

# ఇరాన్ పాశుపతాస్త్రం.. హర్మూజ్



ఇరాన్ ఇజ్రాయెల్ యుద్ధంలో అగ్రరాజ్యం అమెరికా ఊహించిన దానికన్నా ముందుగానే ప్రవేశించడమే కాకుండా ఇరాన్ అణుస్థావరాలపై భీకర దాడులకు దిగడంతో పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. ఇంతవరకు ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య పోరుగానే ఉన్న ఈ యుద్ధం ఇప్పుడు అమెరికా రంగప్రవేశంతో మూడో ప్రపంచ యుద్ధానికి లేదా అణుయుద్ధానికి దారితీసే ప్రమాదం ఉందా అనే భయాలు వ్యక్తమవుతున్నాయి. ఇజ్రాయెల్‌కు మద్దతుగా ఇరాన్‌పై దాడి చేసే విషయంపై రెండు వారాల్లో నిర్ణయం తీసుకుంటానని చెప్తూ వచ్చిన ట్రంప్ ఆ ప్రకటన చేసిన రెండు రోజులకే హటాత్తుగా ఇరాన్ అణుస్థావరాలపై మెరుపుదాడులు చేయడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. ఈ దాడి జరిగిన తర్వాత ఇరాన్ తమ అణుస్థావరాలపై దాడి చేయడం ద్వారా అమెరికా 'పెద్ద రెడ్‌లైన్'ను దాటేసిందని, దీనికి ఆ దేశం శాశ్వతమైన ప్రతిఫలాన్ని అనుభవించక తప్పదని కూడా హెచ్చరించింది. ఇంతకీ భారత్- పాకిస్థాన్ మధ్య అణుయుద్ధం సంభవించకుండా తానే చొరవ తీసుకుని ఇరుదేశాలను కాల్పుల విరమణకు అంగీకరింపజేశానని, నోబెల్ శాంతి బహుమతి తనకే దక్కాల్సి ఉందంటూ గొప్పలు చెప్పుకుంటూ వచ్చిన ట్రంప్ మహాశయుడు ఇప్పుడు తానే స్వయంగా ఇరాన్‌పై ప్రత్యక్ష దాడులకు దిగడం ద్వారా మరో భీకర యుద్ధానికి ఎందుకు తెరదీశారనేది ఎవరికీ అర్థం కాని ప్రశ్న. ఇరాన్ అణ్వస్త్రాలను సమకూర్చుకోకుండా చేయడం కోసమే తాము ఈ దాడి చేశామని ట్రంప్ చెప్పుకోవచ్చు కానీ అందులో పూర్తి నిజం లేదని ప్రపంచ దేశాలన్నిటికీ తెలుసు. ఎందుకంటే ఇరాన్ చాలా సంవత్సరాలుగా యురేనియం శుద్ధి కార్యక్రమాన్ని కొనసాగిస్తోంది. అంతేకాదు, ఏ క్షణంలోనైనా అణ్వస్త్రాన్ని తయారు చేయగల స్థితిలో ఉందని అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు సైతం అంటున్నాయి. అందుకే అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందంలో చేరాలని ఇరాన్‌పై ట్రంప్ తీవ్రస్థాయిలో ఒత్తిడి తెస్తూనే ఉన్నారు. ఈ దిశగా ఇరుదేశాల మధ్య ఆరేడు విడతలుగా చర్చలు కూడా జరిగాయి. ఈ దశలో ఇరాన్ అణు స్థావరాలను ధ్వంసం చేసే విధంగా భీకర దాడులకు దిగడంతో ఆ అవకాశాలు చేజారినట్లే. అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక చట్టంనుంచి వైదొలగుతామని ఇరాన్ హెచ్చరించడమంటే తనకు నచ్చిన విధంగా అణు ఇంధనాన్ని శుద్ధి చేసుకోగలుగుతుంది. అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ (ఐఎఇఐ)వంటి సంస్థల పర్యవేక్షణను కూడా అనుమతించదు. ఒక్క మాటలో చెప్పాలంటే ఇరాన్ మరింత వేగంగా అణ్వాయుధాలను తయారు చేసుకునే అవకాశం లభిస్తుంది.అయితే ఇరాన్ అంతటి సాహసం చేసే స్థితిలో ఇప్పుడు ఉందా అనేదే ప్రశ్న. గతంలో ఇరాన్ ఇజ్రాయెల్ ఘర్షణల సమయంలో ఏ దేశం ఎటువైపు ఉందో స్పష్టంగా తెలిసేది. అయితే ఇప్పుడు ఆ పరిస్థితి కనిపించడంలేదు. ఇరాన్‌పై అమెరికా దాడులను రష్యా, చైనాలు తీవ్రంగా ఖండించాయి. అయితే ఈ రెండు దేశాలు ఇరాన్‌కు నేరుగా సైనిక సాయం చేసే స్థితి లేదు. టర్కీ, ఖతార్, సౌదీఅరేబియా లాంటి గల్ఫ్‌దేశాల పరిస్థితి కూడా అలానే ఉంది. గతంలో ముస్లిం దేశాలన్నీ ఇరాన్‌కు అండగా నిలిచాయి. కానీ ఇప్పుడు అవి ప్రత్యక్షంగా ఇరాన్‌కు మద్దతుగా నిలిచేలా కనిపించలేదు. మరోవైపు భారత్ సహా పలు ఆసియా దేశాలు సైతం ఇరుపక్షాలకూ దూరంగా ఉంటున్నాయి. ఉద్రిక్తతలు తగ్గించుకోవాలని, చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని సలహా ఇస్తున్నాయి. కానీ ఆ సలహాను అవి ఎంతమేరకు పాటిస్తాయనేది సందేహమే. ఇక ఇరాన్‌కు ఉన్న ఏకైక తురుపుముక్క హర్మూజ్ జలసంధిని మూసివేయడం. ప్రపంచంలో సముద్ర మార్గం ద్వారా రవాణా అయ్యే చమురులో 25 శాతం ఈ జలసంధి ద్వారానే సరఫరా అవుతుంది. కేవలం 33 కిలోమీటర్ల వెడల్పు ఉండే ఈ ఇరుకైన జలమార్గం గుండా వెళ్లే చమురు రవాణా నౌకలను అడ్డుకుంటే ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు ధరలు పెరిగిపోయే ప్రమాదం పొంచిఉంది. పెట్రోల్, డీజిల్ ధరల మంటలు ఎగసిపడితే ప్రపంచం ఆర్థికంగా దెబ్బతినడం ఖాయం. ఈ భయాలను బూచిగా చూపించి తమపై దాడులను ఆపాలని అమెరికా, ఇజ్రాయెల్ కూటమి దేశాలను ఇరాన్ హెచ్చరించే వీలుంది. మరో వైపు కువైట్, బహ్రెయిన్, ఖతార్, యుఎఇ వంటి గల్ఫ్ దేశాల్లోని అమెరికా వైమానిక స్థావరాలపై మెరుపుదాడులు చేసి ప్రతిదాడులను నిలువరించే అవకాశం ఉంది. ఈ భయంతోనే అమెరికా ఇప్పటికే ఒకటి, రెండు స్థావరాలనుంచి తమ యుద్ధవిమానాలను వేరే చోటికి తరలించినట్లు కూడా వార్తలు వచ్చాయి. అయితే ఇరాన్‌లో ప్రభుత్వాన్ని మార్చడం తమ లక్షం కాదని, దాని అణు సామర్థ్యాన్ని దెబ్బతీయడమే ప్రధాన లక్షమని అమెరికా, ఇజ్రాయెల్‌లు చెప్తూ ఉండడం గమనార్హం. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ చేతులనుంచి పాలనను తప్పించి తమకు అనుకూలమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలనేదే అమెరికా ప్రధాన ఉద్దేశమని అంతర్జాతీయ విశ్లేషకులు అంటున్నారు. అన్నిటికన్నా మించి రెండోసారి అమెరికా అధ్యక్ష పగ్గాలు చేపట్టినప్పటినుంచి పలు వివాదాస్పద నిర్ణయాల ద్వారా ఇటు స్వదేశంలో, అటు ప్రపంచం దృష్టిలో బోలెడంత అపకీర్తిని మూటగట్టుకున్న ట్రంప్ మరింత దుందుడుకు చర్యలకు దిగుతారా? అన్నది ప్రధాన ప్రశ్న. ఓ వైపు రష్యా ఉక్రెయిన్ యుద్ధం, మరోవైపు గాజా సంక్షోభం సమస్యల్లో మధ్యవర్తిత్వానికి యత్నించి అవి ఫలించని నేపథ్యంలో ఈ రెండింటికన్నా క్లిష్టమైన ఇరాన్ ఇజ్రాయెల్ వివాదంలో తలదూర్చి కొరివితో తలగోక్కుంటారా? అయితే గతంలో ట్రంప్ పాలనను చూసిన చాలా మంది ఆయన సమస్యలను కొనితెచ్చుకోవడంలో సిద్ధహస్తుడని, ఇప్పుడు కూడా ఏమి చేస్తారో ఎవరూ ముందుగా ఊహించలేరని అంటున్నారు. అయితే పరిస్థితి అణుయుద్ధానికో, మూడో ప్రపంచ యుద్ధానికో దారి తీయకపోవచ్చని, అతి త్వరలోనే ఇరుపక్షాలు వాస్తవాన్ని అర్థం చేసుకుని ఓ అడుగు వెనక్కి వేస్తాయని మెజారిటీ విశ్లేషకుల అభిప్రాయం.

## ఖరీఫ్ సీజన్ పంటలలో యాజమాన్య పద్ధతులు పాటించండి

- జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ

6లో



ఫోకస్ అనంత అనంతపురము

### ఎమర్జెన్సీ సమయంలో దేశం కోసం
# కష్టపడిన వారిని గౌరవించాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

ఎమర్జెన్సీ సమయంలో దేశం కోసం కష్టపడిన వారిని గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం అనంతపురం జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా టూరిజం శాఖ ఆధ్వర్యంలో అత్యవసర పరిస్థితి విధించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా స్వతంత్ర భారత చరిత్రలో ఒక చీకటి అధ్యాయం అంటూ సంవిధాన్ హత్య దివస్ - 2025 (లాంగ్ లైవ్ డెమెక్రసీ)ను నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని ఎమర్జెన్సీపై ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ ని జిల్లా కలెక్టర్ తిలకించారు (పరిశీలించారు.) అనంతరం భరతమాత చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన వందనం చేశారు,

అనంతపురం, జూన్ 25 ఫోకస్ అనంత

6లో







### షెడ్యూల్ కులాలు, షెడ్యూలు తెగల వారికి లక్ష్యం మేరకు లబ్ధి చేకూర్చేలా అధికారులు
# చర్యలు తీసుకోవాలి

- ప్రభుత్వం నుండి అందే సహాయ సహకారాలను పూర్తిస్థాయిలో అందేలా చూడాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం, జూన్ 25 ఫోకస్ అనంత**

షెడ్యూల్ కులాలు, షెడ్యూలు తెగల వారికి లక్ష్యం మేరకు లబ్ధి చేకూర్చేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సాంఘిక / గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల కాంపోనెంట్ మానిటరింగ్ కమిటీ జిల్లా స్థాయి సమీక్ష సమావేశాన్ని సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ పథకంలో 17.08 శాతం ఎస్సీలకు, 5.53 శాతం ఎస్టీలకు వ్యయానికి సంబంధించిన శాతం ఖర్చు చేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీలకు అందించాల్సిన పథకాల లబ్ధి పూర్తిగా అందించాలని, ఇందులో ఎప్పటికప్పుడు పురోగతి ఉండాలన్నారు. షెడ్యూల్ కులాలు, షెడ్యూలు తెగల వారికి ప్రభుత్వం నుండి అందే సహాయ సహకారాలను పూర్తిస్థాయిలో అందేలా చూడాలని ఆదేశించారు. ఆయా శాఖల పరిధిలో గత ఆర్థిక సంవత్సరంలో ఎంత లక్ష్యం ఇచ్చారు, ఈ ఏడాది కూడా అదే లక్ష్యాన్ని నిర్దేశించాలని, దానిని సాధించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సాయిల్ హెల్త్ కార్డులను ఎస్సీ లబ్ధిదారులకు లక్ష్యం మేరకు ఇవ్వాలని, స్త్రీ నిధి కింద మహిళలకు రుణాలు అందజేయాలన్నారు. ధర్తి ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ పథకం కింద అన్ని పథకాలను అమలు చేసి దేశస్థాయిలో జిల్లా మొదటి స్థానంలో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పిఎంఈజిపి రుణాలకు సంబంధించి యూనియన్ బ్యాంక్ పరిధిలో సక్రమంగా మంజూరు చేయడం లేదని పలు ఫిర్యాదులు వస్తున్నాయని, దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు రుణాలు మంజూరయ్యేలా జీఎం డిఐసి మానిటర్ చేయాలన్నారు. జిల్లాకు కేటాయించిన సర్వేపల్లి రాధాకృష్ణన్ కిట్ లను పూర్తి స్థాయిలో

మిగతా 6లో

### జిల్లా ఎస్పీ ప్రత్యేక దృష్టి సారింపుతో 6 గంటల వ్యవధిలోనే
# హత్య కేసు ఛేదింపు ఇద్దరి అరెస్టు

- హత్యకు ప్రియుడిని ఉసిగొల్పిన భార్య
- వివాహేతర సంబంధానికి అడ్డు ఉండకూడదనే హత్య
- ఇందులో స్వయాన భార్య, ఆమె ప్రియుడే నిందితులు... ఆటో సీజ్
- వివరాలు వెల్లడించిన రూరల్ డీఎస్పీ వెంకటేశులు

6లో






# అహుడా అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం చేయాలి

- అహుడ చైర్మన్ టి సి వరుణ్
- వైస్ చైర్ పర్సన్ జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ

6లో





7లో

### అంతర్జాతీయ మాదకద్రవ్యాల
# దుర్వినియోగం

- అక్రమ రవాణా నివారణ దినోత్సవం సందర్భంగా ఈనెల 26వ తేదీన నగరంలో, జిల్లా వ్యాప్తంగా ర్యాలీలు నిర్వహించాలి
- టెలీ కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.


### ఎమర్జెన్సీ వ్యతిరేక పోరాట స్ఫూర్తితో నేడు
# మతోన్మాద వ్యతిరేక పోరాటానికి సిద్ధం

- పి.మధు పిలుపు

7లో




# చిన్నారుల ఆరోగ్యానికి భరోసా..!




6లో



- జిల్లాలో ప్రతిష్టాత్మకంగా రాష్ట్రీయ బాల ఆరోగ్య కార్యక్రమంలో వైద్యఆరోగ్యశాఖ చేపట్టిన కసరత్తు



### నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న
# కూటమి ప్రభుత్వం : సాకే నరేష్

6లో



## చిన్నారుల ఆరోగ్యానికి భరోసా..!



**అనంతపురం వైద్యం జూన్ 24 ఫోకస్ అనంత**

అనంతపురం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఆరోగ్య సంస్థలు ఆర్ బి ఎస్ కే నిర్వహణలో ముందుకు సాగుతున్నాయి. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ కోసం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటోంది.

సమగ్ర ఆరోగ్యపరిశీలన, స్క్రీనింగ్, ప్రాథమిక చికిత్సలు తదుపరి అవసరమైన వారికి రిఫరల్ కార్యక్రమం ద్వారా ఎం ఓ యు ద్వారా ఖరీదైన మెడికల్ మరియు శాస్త్ర చికిత్సలు ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఉచితంగా సేవలను అందిస్తూ చిన్నారుల ఆరోగ్య స్థితిని మెరుగుపరచాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారు. ఇందులో సెకండరీ హెల్త్ మరియు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ వారి వివిధ విభాగాల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని పూర్తి బాధ్యతతో నిర్వహిస్తున్నారు.

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడి కేంద్రాలలో 0%-%18 ఏళ్ల వయస్కులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, గుర్తించిన సమస్యలకు డి ఈ ఐ సీ, ప్రత్యేక వైద్య కేంద్రాలు పీ వో యు ద్వారా చికిత్స అందిస్తున్నారు.

ఇందులో ముఖ్యంగా పుట్టుకతో వచ్చే లోపాలు ,పోషకాహార లోపాలు, వ్యాధులు శరీర ఎదుగుదలలో వచ్చు లోపాలు దంత సమస్యలు మరియు కంటి చూపు లోపాలు మొదలైనవి గుర్తించి తగిన వైద్యం అందిస్తున్నారు.

**దాదాపు 343470 లక్షల మందికి పరీక్షలు:**

అనంతపురం జిల్లాలో ఇప్పటికే 343470 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్సకు తరలించారు. ఈ సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది. వైద్య బృందాలు స్కూళ్లు, అంగన్‌వాడీలను సందర్శించి ప్రతి ఒక్కరిని స్క్రీనింగ్ చేస్తున్నాయి.

**అనంతపురం జిల్లాలో లక్ష్యాలు:**

లెక్కల్లో ఇలా:

- ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు: 51
- పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు:25
- మొబైల్ మెడికల్ యూనిట్లు:35
- జిల్లా త్వరిత చికిత్స కేంద్రం (డి ఈ ఐ సీ): 1
- అంగన్‌వాడి కేంద్రాలు: 2302
- పరీక్షించిన పిల్లలు:121778
- అంగన్‌వాడి కేంద్రాలలో - మొత్తం 4డి సమస్యలతో - - గుర్తించబడిన పిల్లలు: 397
- ప్రభుత్వ పాఠశాలలు: 1746
- పరీక్షించిన విద్యార్థులు:221692
- ప్రభుత్వ పాఠశాలల్లో - మొత్తం 4డి సమస్యలతో గుర్తించబడిన పిల్లలు: 1,243

ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఇ బి దేవి, ఆర్ బి ఎస్ కే నోడల్ అధికారి డాక్టర్ జి. నారాయణస్వామి ఆధ్వర్యంలో కొనసాగిస్తున్నాము. ప్రతి చిన్నారికి సమగ్ర ఆరోగ్య పరీక్షలతోపాటు తగిన మార్గదర్శకాలు పాటిస్తూ అన్ని శాఖల సమన్వయంతో జిల్లాలో ఆర్ బి ఎస్ కే విజయవంతంగా అమలవుతోంది.

## ఖరీఫ్ సీజన్ పంటలలో యాజమాన్య పద్ధతులు పాటించండి

**- జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ**









**నార్పల జూన్ 24 ఫోకస్ అనంత**

మండలంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా బుధవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చామలూరు, కేసేపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ , విశిష్ట అతిథిగా కృషి విజ్ఞాన కేంద్రం రెడ్డిపల్లి సమన్వయ అధికారి డాక్టర్ మల్లేశ్వరి పాల్గొన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో రానున్న ఖరీఫ్ సీజన్లో వివిధ పంటలలో (వేరుశనగ ఆముదం కంది) తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులను, ముందస్తు చర్యలను రైతులకు వివరించారు. అలాగే వేరుశనగ పంటను రైతు పొలాల్లో పరిశీలించి ఆకు ముడత ఎక్కువగా ఉందని గుర్తించారు. ఉమామహేశ్వరమ్మ ఈ ఆకు ముడతను రైతులు వాళ్ళ భాషలో అగ్గి తెగులు అని కూడా అంటారని తెలిపారు. దీని నివారణకు అందర పంటలుగా జొన్నా లేక సజ్జ 7:1 నిష్పత్తిలో వేసి, డెల్టా జిగురు అట్టలు పెట్టి రెక్కల పురుగు ఉనికిని ఉధృత్తిని గమనించాలని తెలియజేశారు నివారణకు నోవలురోన్ అనే పురుగుమందును 200 మిల్లీలీటర్లను 200 లీటర్ల నీటిలో కలిపి పిచి కారి చేయాలని తెలిపారు. వ్యవసాయ శాఖలో అమలవుతున్న పథకాల గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ , కృషి విజ్ఞాన కేంద్రము రెడ్డిపల్లి శాస్త్రవేత్త డాక్టర్ మల్లేశ్వరి మేడం , మండల వ్యవసాయ అధికారి చన్న వీరస్వామి , వ్యవసాయ విస్తరణ అధికారి, ప్రసాద్ , కేసేపల్లి చామలూరు గ్రామ వ్యవసాయ అధికారులు, గ్రామ రైతులు పాల్గొనడం జరిగినది.


# ఎమర్జెన్సీ సమయంలో దేశం కోసం కష్టపడిన వారిని గౌరవించాలి

**అనంతపురం, జూన్ 25 ఫోకస్ అనంత**

ఎమర్జెన్సీ సమయంలో దేశం కోసం కష్టపడిన వారిని గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం అనంతపురం జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా టూరిజం శాఖ ఆధ్వర్యంలో అత్యవసర పరిస్థితి విధించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా స్వతంత్ర భారత చరిత్రలో ఒక చీకటి అధ్యాయం అంటూ సంవిధాన్ హత్య దివస్ - 2025 (లాంగ్ లైవ్ డెమోక్రసీ)ను నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని ఎమర్జెన్సీపై ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ ని జిల్లా కలెక్టర్ తిలకించారు (పరిశీలించారు.) అనంతరం భరతమాత చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన వందనం చేశారు, మోర్ పవర్ టు డెమోక్రసీ, లాంగ్ లైవ్ డెమోక్రసీ, వందేమాతరం, భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 1975 జూన్ 25 న దేశం లో ఎమర్జెన్సీ విధించిన సమయంలో దేశం కోసం జైళ్లకు వెళ్లి కష్టపడిన వారిని గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఎమర్జెన్సీ సమయంలో దేశం కోసం జిల్లా నుంచి చిత్త శుద్ధితో ఉద్యమాలు, పోరాటాలలో పాల్గొని, ఉద్యమలలో వారు అనుభవించిన కష్టలు వారి అనుభవాలను పెద్దలు కండ్లకు కట్టినట్టుగా ఒక సినిమా చూచిన విదంగా వివరించారని వీరికి సందర్భంగా ధన్యవాదాలు తెలియజేసారు.

ప్రతి సంవత్సరం జూన్ 25న సంవిధాన్ హత్య దినం నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీచేసిందన్నారు.సంవిధాన్ హత్య దినం మనకు చరిత్ర ను గుర్తు చేయడమే కాదు భవిష్యత్ తరాలకు ఇది ఒక బోధనగా నిలుస్తుందని, మనం ప్రస్తుతం ప్రజా స్వామ్య వ్యవస్థను బలోపేతం చేయవలసిన బాధ్యత ను గుర్తు చేస్తుందన్నారు. భారత రాజ్యాంగం ప్రజల స్వేచ్ఛ సమానత్వం న్యాయానికి పునాది వేసిన గొప్ప పత్రముగా నిలుస్తుంది అన్నారు. మా తాతగారు స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారాని, అదే స్ఫూర్తితో ఎమర్జెన్సీ సమయంలో కూడా ఉద్యమాలలో పాల్గొనడం జరిగిందన్న వివరాలను చిన్నప్పుడు తాతగారి నుండి తెలుసుకోవడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు పి 4 విధానంతో పేద ప్రజల ఆదుకొని వారిని అభివృద్ధి చేయాలని సంకల్పంతో ఉన్నారని, స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణాననికి అధికారులు చిత్తశుద్ధితో పని చేయడం





జరుగుతుందని తెలిపారు. ఎమర్జెన్సీ సమయంలో ఉద్యమాలలో పాల్గొన్న వారికి కొన్ని రాష్ట్రంలో పెన్షన్లు మంజూరు చేసియున్నారని సమావేశంలో పాల్గొన్న వక్తలు కలెక్టర్ గారి దృష్టికి తీసుకురావడం జరిగిందని, పెంచన్లు మంజూరుకు సంబంధించి రాష్ట్ర స్థాయి అధికారులతో చర్చి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారికి కలెక్టర్ సూచించారు. అనంతరం ఎమర్జెన్సీ సమయంలో జిల్లా నుంచి పాల్గొన్న వారిని జిల్లా కలెక్టర్ శాలువల తో సన్మానించారు. అంతకు ముందు జిల్లా వాసులైన పరుచూరి రమేష్, శ్రీరంగయ్య, సంధ్యావందనం బద్రీనాథ్, జగన్మోహన్ రావులు ఎమర్జెన్సీని సమయం లో వారు పోరాటాల ఎదుర్కొన్న కష్టాలు,వారి అనుభవాలను సమావేశంలో వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, జిల్లా టూరిజం శాఖ అధికారి జయకుమార్ బాబు, జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారి పి.తిమ్మప్ప, డివిఈవో వెంకటరమణనాయక్, డిసిఓ అరుణకుమారి, ఆర్.అండ్.బి ఎస్ఈ రాజగోపాల్, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్ ఆర్.ఆదోని, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్ లు వసంతలత, యుగేశ్వరి దేవి, రియాజుద్దీన్, ఏఓ అలెగ్జాండర్, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అంబేడ్కర్ భవనం నిర్మించాలి : సాకే హరి



**కళ్యాణ దుర్గం జూన్ 24 ఫోకస్ అనంత**

అభివృద్ధి సంక్షేమం కోసం పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనం నిర్మించాలని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి కోరారు.బుధవారం కళ్యాణదుర్గం ఆర్డీఓ వసంత కుమార్ ను జేఏసీ ఆధ్వర్యంలో కలిసి అంబేడ్కర్ భవనం నిర్మించాలని వినతి పత్రం అందజేశారు.అనంతరం సాకే హరి మాట్లాడుతూ..మూడు దశాబ్దాలు కాలంగా ఎస్సీ నియోజకవర్గంగా కొనసాగినప్పటికీ అంబేద్కర్ భవనం గురించి ఎవరు ఆలోచించకపోవడం చాలా బాధాకరమన్నారు.కుల,ప్రజా సంఘాల పోరాట ఫలితంగా 95 సెంట్లు అంబేద్కర్ భవనానికి కేటాయిస్తే కొంత స్థలం అక్రమణాలకు గురి కావడం జరిగిందన్నారు.అధికారులు కబ్జాదారులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అంబేడ్కర్ భవనం నిర్మాణం కోసం ఇప్పటికే రెండు కోట్లు నిధులు విడుదలైతే నిర్లక్ష్యం కారణంగా నిధులు వెనక్కి వెళ్లిపోవడం దురదృష్టకరమన్నారు.ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు,అధికారులు ప్రత్యేక చొరవ చూపి అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి,అవసరాలను దృష్టిలో ఉంచుకొని కేటాయించిన స్థలంలో అంబేడ్కర్ భవనాన్ని ఏర్పాటు చేయడానికి ముందుకు రావాలన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గ కేంద్రంలోనూ అంబేడ్కర్ భవనాలు నిర్మాణాల కోసం విస్తృతస్థాయిలో ఉద్యమాలు చేస్తామన్నారు. నియోజకవర్గ అధ్యక్షులు చెలిమప్ప,మాల మహానాడు జిల్లా అధ్యక్షులు సుగామంచి శ్రీనివాసులు.దళిత సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి ఐదకల్లు రామాంజీ నేయులు,సమత సైనిక్ దళ్ ఈశ్వర ప్రసాద్,జేఏసీ నాయకులు రామకృష్ణ,నారాయణస్వామి,మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## అహుడా అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం చేయాలి

**అనంతపురం, జూన్ 25 ఫోకస్ అనంత**

అహుడ చైర్మన్ టి సి వరుణ్, వైస్ చైర్ పర్సన్, జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక అహుడా కార్యాలయంలో అథారిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్మెంట్ ఓఎస్డి, టౌన్ ప్లానింగ్ రీజినల్ డైరెక్టర్, ఆర్ అండ్ బి ఎస్ ఇ, జిల్లా పర్యాటక శాఖ అధికారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ తదితర శాఖల అధికారులు హాజరయ్యారు. అథారిటీ సమావేశంలో వివిధ అంశాలకు సంబంధించి లోతైన చర్చ జరిగింది. ఆయా శాఖల పరిధిలో అహుడాకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని చైర్మన్ టీసీ వరుణ్, వైస్ చైర్పర్సన్ శివ నారాయణ శర్మ లు ఆదేశించారు. అనంతరం అహుడ చేపట్టబోతున్న పబ్లిక్ పింక్ టాయిలెట్స్, అధునాతన స్విమ్మింగ్ పూల్స్, కందుకూరు టెండర్ల స్టేటస్, గుత్తి, మడకశిర ఎం ఐ జి టెండర్ల స్టేటస్ గురించి చైర్మన్ టి సి వరుణ్ వైస్ చైర్పర్సన్ శివ నారాయణ శర్మను అడిగి తెలుసుకున్నారు. ఈ అంశాలకు సంబంధించిన పనులను కూడా త్వరగా పూర్తి చేయాలని అహుడ సిబ్బందిని ఆదేశించారు.

### నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం

## ఆడుతున్న కూటమి ప్రభుత్వం

**అనంతపురం జూన్ 25 ఫోకస్ అనంత**

బిసి రిజర్వేషన్ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో కోర్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు సాకే నరేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వకుండా నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతోందని, ఉపాధి అవకాశాలు కల్పించకుండా కాలయాపన చేస్తోందని తెలిపారు రాష్ట్రంలో ఎలాంటి ఉపాధి లేక యువత ఒక కోటి యాభై ఆరు లక్షల మంది ఉన్నారని, ప్రతి జిల్లాలోనూ 3 నుంచి 5 లక్షల వరకు ఏ పని లేక ఖాళీగా ఉన్నారు, వీరిలో అత్యధికంగా ఉన్నత చదువులు చదివిన వారే ఉన్నారు. ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం ఎన్నో హామీలు ఇవ్వడంతో ఎంతో ఆశతో లక్షలాది రూపాయలు అప్పులు చేసి నిరుద్యోగులు కోచింగులు తీసుకొని ఉద్యోగాలు లేకపోవడంతో ఇతర ప్రాంతాలకు వలసలు పోతున్నారు, ఉద్యోగాలు లేక వయసు మీద పడడంతో పెళ్లిళ్లు కాక నిరాశతో మిగిలిపోతున్నారు, ప్రభుత్వం మాత్రం జాబ్ క్యాలెండరు విడుదల చేయకుండా అన్యాయం చేస్తోందని నిరుద్యోగులకు న్యాయం చేయకపోతే ప్రభుత్వానికి పతనం తప్పదని హెచ్చరించారు, ఈ సమావేశంలో భవిష్యత్తు కార్యాచరణ రూపొందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రజక సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లేష్, వడ్డెర సంఘం కార్యదర్శి గోపాల్, బీసీవీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నారాయణ స్వామి, బోయ సంఘం నరేష్, కటిక సంఘం మధు, యువజన నాయకులు విష్ణు, మహేష్, రాజేంద్ర, వన్నూర్ స్వామి, కార్తీక్, అంజి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా ఎస్పీ ప్రత్యేక దృష్టి సారింపుతో6 గంటల వ్యవధిలోనే

## హత్య కేసు ఛేదింపు ఇద్దరి అరెస్టు

**అనంతపురం క్రైం జూన్ 24 ఫోకస్ అనంత**

అనంతపురం మండలం అక్కంపల్లి- రాచానపల్లి మధ్యలో కుమ్మర నరసాపురం సురేష్ బాబు హత్యకు గురయ్యాడు. దీనిపై అనంతపురం రూరల్ పోలీసు స్టేషన్లో కేసు నమోదైంది. కుమ్మర నరసాపురం సురేష్ బాబు స్థానిక కళ్యాణదుర్గం రోడ్ లో హోటల్ పెట్టుకొని జీవనము సాగిస్తున్నాడు. ఇతని భార్య అనిత స్థానిక మొదటి రోడ్ లో ఉన్న ఓ హోటల్ లో పని చేస్తోంది. ఈమెకు 2 నెలల కిందట బాబా ఫకృద్దీన్ తో పరిచయము ఏర్పడింది. ఇతను 10 సంవత్సరాల కిందట ...స్వగ్రామమైన గొరదిండ్ల నుండీ స్థానిక సదాశివ కాలనీకి కుటుంబం సహా మకాం మార్చాడు. పండ్లు బండిలో వేసుకుని ఊరూరు తిరుగుతూ వ్యాపారం చేసుకుంటున్నాడు. ఈ క్రమంలో... అనిత, బాబా ఫకృద్దీన్ ల మధ్య వివాహేతర సంబంధం మొదలైంది. భర్త సురేష్ బాబుకు అనుమానం కల్గింది. భార్యను తాగొచ్చి వేధించేవాడు. తనను అనుమానిస్తుండటం... అదే సాకుతో వేధిస్తుండటం, తదితర విషయాలన్నీ ప్రియుడితో వివరించింది. వారి వివాహేతర సంబంధానికి అడ్డు తగులుతున్న భర్తను ఎలాగైనా కడతేర్చితే ఇద్దరం సంతోషంగా ఉండొచ్చని ప్రియుడికి చెప్పింది. ప్రతీరోజు రాత్రి హోటల్ మూసేసి తన భర్త టూవీలర్ పై ఇంటికొస్తారని... ఆ సమయంలో అతనిని చంపితే సరిపోతుందని కుట్ర పన్నింది. ఇందుకు సరే అని అంగీకరించిన బాబా ఫకృద్ధీన్ నిన్న వ్యాపారం నిమిత్తం మార్తాడు గ్రామానికి వెళ్లాడు. ఆసందర్భంగా ఇతనికి అనిత ఫోన్ చేసి ఎలాగైనా ఈరోజు చంపాలని సూచించింది. అంతే... రోజువారీ చర్యలలో భాగంగా హోటల్ మూసేసి రాత్రి 11 గంటల ప్రాంతంలో నివాస ప్రాంతమైన సదాశివకాలనీకి సురేష్ బాబు టూవీలర్ పై బయల్దేరాడు. మార్గ మధ్యలో బాబా ఫకృద్దీన్ అటాక్ చేశాడు. అక్కడే అందుబాటులో ఉన్న ఖాళీ సీసా సురేష్ బాబుపై విసిరాడు. టూవీలర్ సహా కిందకు పడిన అతనిపై బాబాఫకృద్దీన్ దాడి చేశాడు. వెంట తీసికెళ్లిన స్క్రూడ్రైవర్ తో పొడిచి ఆతర్వాత బండరాయితో బాది చంపాడు. అక్కడి నుండీ పరారయ్యాడు

**నిందితుల వివరాలు:**

(1) బాబా ఫకృద్దీన్, వయస్సు 34 స.లు, గొరదిండ్ల గ్రామం, ఆత్మకూరు మండలం, ప్రస్తుతం సదాశివ కాలనీ, అనంతపురము రూరల్ మండలం.

(2) కుమ్మర నరసాపురం అనిత, వయస్సు 37 స.లు, సదాశివ కాలనీ, అక్కంపల్లి గ్రామం,అనంతపురము రూరల్ మండలం.

**హతుడి వివరాలు :**

కుమ్మర నరసాపురం సురేష్ బాబు, వయస్సు 43 స.లు, సదాశివ కాలనీ, అక్కంపల్లి, అనంతపురము రూరల్ మండలం.

**జిల్లా ఎస్పీ ప్రత్యేక దృష్టి... వెంటనే ఛేదించాలని ఆదేశాలు**

అక్కంపల్లి సమీపంలో హత్య జరిగిందనే విషయం తెలిసిన వెంటనే జిల్లా ఎస్పీ పి.జగదీష్ సీరియస్ అయ్యారు. వెంటనే ఛేదించాలని ఆదేశించారు. అంతేకాకుండా... ఎస్పీ స్వయాన పర్యవేక్షించి కేసు ఛేదింపునకు కృషి చేశారు. అనంతపురం రూరల్ డీఎస్పీ వెంకటేశులు పర్యవేక్షణలో సి.ఐ శేఖర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బృందాలను రంగంలోకి దింపారు. నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ ఇద్దరు నిందితులను పక్కా రాబడిన సమాచారంతో కేవలం ఆరు గంటల్లో అరెస్టు చేశారు. జిల్లా ఎస్పీ అనంతపురం రూరల్ డీఎస్పీ వెంకటేశులు పర్యవేక్షణలో హత్య కేసు ఛేదించిన సి.ఐ శేఖర్ బృందాన్ని అభినందించారు

### షెడ్యూల్ కులాలు, షెడ్యూలు తెగల వారికి లక్ష్యం మేరకు లబ్ధి చేకూర్చేలా

## అధికారులు చర్యలు తీసుకోవాలి

5 పేజి తరువాయి

వచ్చేలా చూసి లబ్ధిదారులకు అందించాలన్నారు. ఆయా శాఖల పరిధిలో ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి కేటాయించిన లక్ష్యం మేరకు పూర్తిస్థాయిలో లబ్ధి చేకూర్చాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, జడ్పి సిఈఓ శివశంకర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, డిసిఓ అరుణకుమారి, ఐసిడిఎస్ పిడి నాగమణి, సిపిఓ అశోక్ కుమార్, హౌసింగ్ పిడి శైలజ, సమగ్ర శిక్ష ఏపీసీ శైలజ, పీఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీనివాస యాదవ్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, మెప్మా పిడి విశ్వజ్యోతి, పశుసంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, ఏపీఎంఐపి పీడీ రఘునాథరెడ్డి, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, ఐసిడిఎస్ పిడీ నాగమణి, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్, ఆర్.అండ్.బి ఎస్ఈ రాజగోపాల్, డిపిఓ నాగరాజు నాయుడు, డివిఈవో వెంకటరమణ నాయక్, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, ఆయా శాఖల శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పేకాటరాయుళ్లు అరెస్ట్ : రూ.74,500/- నగదు స్వాధీనం

**అనంతపురం జూన్ 24 ఫోకస్ అనంత**

జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో బుధవారం గుంతకల్లు పట్టణంలో పేకాట స్థావరంపై పోలీసులు దాడులు నిర్వహించారు. గుంతకల్లు పట్టణం ప్రశాంతినగర్ పేకాట ఆడుతున్నట్లు ఒన్ టౌన్ సి.ఐ మనోహర్ కు సమాచారం అందింది. గుంతకల్లు డీఎస్పి ఏ శ్రీనివాస్ పర్యవేక్షణలో సి.ఐ మనోహర్ ఆధ్వర్యంలో పోలీసు బృందం దాడులు నిర్వహించి 08 మంది పేకాటరాయుళ్లను అరెస్ట్ చేసి వారి నుండీ రూ. 74,500/- నగదు స్వాధీనం చేసుకున్నారు.



# ఆరోగ్యకరమైన చర్మానికి అవసరమయ్యే విటమిన్?






## జీవ రసాయనాలు

**జీ**వుల్లో మాత్రమే తయారయ్యే రసాయనాలను జీవ రసాయనాలు (Biochemicals) అంటారు. వీటి అంతర చర్యల ద్వారా మాత్రమే జీవి మనుగడ సాధ్యమవుతుంది. ప్రస్తుతం మానవుడు వీటిని కృత్రిమంగా తయారు చేయగలుగుతున్నాడు. పిండి పదార్థాలు, కొవ్వులు, ప్రోటీన్లు, విటమిన్లు, కేంద్రకామ్లాలు ముఖ్యమైన జీవ రసాయనాలు.

## పిండి పదార్థాలు

పిండి పదార్థాలు(Carbohydrates) జీవులకు ప్రధాన శక్తి వనరులు. ఇవి C, H, D లాంటి పదార్థాలతో నిర్మితమై ఉంటాయి. వీటి ని సాధారణంగా చక్కెరలు (Sugars) అంటా రు. అన్ని చక్కెరలు తియ్యగా ఉండవు. అత్యంత సరళమైన పిండి పదార్థాలు మోనోశాకరైడ్స్.
**ఉదా:** గ్లూకోజ్, ఫ్రక్టోజ్, గాలక్టోజ్.

ఈ మూడింటిలోనూ ఆరు కార్బన్లు ($C_6H_{12}O_6$) ఉంటాయి. కాబట్టి వీటిని హెక్సోజ్‌లు అంటారు. రెండు మోనోశాకరైడ్‌ల మధ్య బంధం ఏర్పడటం ద్వారా డై శాకరైడ్ తయారవుతుంది.
**ఉదా:** సుక్రోజ్, లాక్టోజ్, మాల్టోజ్.

సుక్రోజ్ చెరకురసంలో ఉంటుంది. దీన్ని కేన్ షుగర్ అంటారు. దీన్ని Invert Sugar and Table Sugar అని కూడా అంటారు. అనేక మోనోశాకరైడ్‌ల మధ్య బంధం ఏర్పడటం ద్వారా లభించేది పాలీశాకరైడ్.
**ఉదా:** స్టార్చ్, సెల్యులోజ్, గ్లైకోజన్.

సాధారణంగా పాలీశాకరైడ్‌లు తియ్యగా ఉండవు. మోనో, డై శాకరైడ్‌లు తియ్యగా ఉంటాయి.

## ప్రోటీన్లు

శరీర అభివృద్ధికి కీలకమైన జీవ రసాయనాలు ప్రోటీన్లు. వీటినే మాంసకృత్తులు అంటారు. ఇవి అమైనో ఆమ్లాలు అనే ప్రమాణాల పాలిమర్లు. అమైనో ఆమ్లాల మధ్య పెప్టైడ్ బంధాలు ఏర్పడటం ద్వారా ప్రోటీన్ తయారవుతుంది. ప్రోటీన్లు మానవ శరీరంలో అనేక విధులను నిర్వర్తిస్తాయి. శరీరంలో అత్యధిక ప్రోటీన్లు ఎంజైమ్‌లుగా వ్యవహరిస్తాయి. శరీరంలో జరిగే రసాయనిక చర్యల్లో ఇవి ఉత్ప్రేరకాలుగా వ్యవహరించి, చర్యలు తక్కువ శక్తి వద్ద వేగంగా జరిగేలా తోడ్పడతాయి. జీర్ణక్రియ, శ్వాసక్రియ, కండర సంకోచం, రక్తస్కంధనం లాంటి శరీర క్రియలన్నీ రసాయనిక చర్యల ద్వారానే సాధ్యమవుతాయి. ఎంజైమ్‌లు ఈ రసాయనిక చర్యలను నిర్వహిస్తూ, శరీర పెరుగుదలకు దోహదపడతాయి.
**ఉదా:** పెప్సిన్, ట్రిప్సిన్.

కొన్ని ప్రోటీన్లు హార్మోన్‌లుగా కూడా వ్యవహరించి, శరీర జీవక్రియలను నియంత్రిస్తాయి.
**ఉదా:** పెరుగుదల హార్మోన్.

ఇది పెరుగుదలను ప్రేరేపిస్తుంది. ఇన్సులిన్, గ్లూకగాన్ రెండూ కలిసి రక్తంలో చక్కెర శాతాన్ని నియంత్రిస్తాయి. మరికొన్ని ప్రోటీన్లు నిర్మాణ ప్రమాణాలుగా వ్యవహరిస్తాయి.
**ఉదా:** కెరాటిన్. ఇది గోర్లు, రోమాలు, కొమ్ములు లాంటి నిర్మాణాల్లో ఉంటుంది.

## కొవ్వులు

కొవ్వులు శక్తి వనరులుగా, రిజర్వు ఆహారంగా ఉపయోగపడతాయి. సరళ కొవ్వులను ట్రై గ్లిసరైడ్స్ అంటారు. ఒక ట్రై గ్లిసరైడ్‌లో ఒక గ్లిసరాల్ అణువుకు మూడు కొవ్వు ఆమ్లాలు ప్రత్యేక ఎస్టర్ బంధాల ద్వారా బంధితమై ఉంటాయి. అన్ని రకాల వంట నూనెల్లో ఈ ట్రై గ్లిసరైడ్‌లు ఉంటాయి. ఒక కొవ్వు ఆమ్లంలోని కార్బన్లన్నింటి మధ్య ఏకబంధాలు ఉంటే దాన్ని సంతృప్త(Saturated) కొవ్వు ఆమ్లం అంటారు. ఒక కొవ్వు ఆమ్లంలోని కార్బన్ల మధ్య కనీసం ఒక ద్వి బంధం లేదా త్రి బంధం ఉన్నట్లయితే దాన్ని అసంతృప్త (Unsaturated) కొవ్వు ఆమ్లం అంటారు. ఇలాంటి ద్వి బంధాలు, త్రి బంధాలు ఎక్కువగా ఉంటే దాన్ని Poly Unsaturated Fatty Acids (PUFA) అంటారు. ఇవి ఆరోగ్యానికి, ముఖ్యంగా గుండె పనితీరును మెరుగుపరచడానికి తోడ్పడతాయి. సంక్లిష్ట కొవ్వులకు కొలెస్టరాల్ మంచి ఉదాహరణ. శరీరంలో కొవ్వు నిల్వ ఉన్న కణజాలం అడిపోజ్. స్టీరాయిడ్‌లు, మైనం (Waxes) కూడా కొవ్వు పదార్థాలే.

## విటమిన్లు

మానవుడికి పోషణలో కేవలం స్వల్ప మోతాదులో మాత్రమే అవసరమయ్యే కర్బన పోషకాలనే విటమిన్లు అంటారు. ఇవి శక్తి వనరులు కావు. ఒక విటమిన్ లేదా విటమిన్‌లోని భాగం లేదా దాని ఉత్పాదకం సహ ఎంజైమ్‌గా వ్యవహరిస్తూ రసాయనిక చర్యల్లో ఎంజైమ్‌లకు దోహదం చేస్తాయి. ఇవి ముఖ్యంగా శక్తి విడుదలయ్యే ప్రక్రియల్లో సహ ఎంజైమ్‌లుగా వ్యవహరిస్తాయి. రసాయనిక స్వభావం ఆధారంగా విటమిన్లను రెండు రకాలుగా విభజిస్తారు. అవి..

1. **కొవ్వుల్లో కరిగేవి:** A, D, E, K
2. **నీటిలో కరిగేవి:** బి-కాంప్లెక్స్, C.

ఆరోగ్యకరమైన దృష్టికి విటమిన్ A అవసరం. $B_1$ (థయామిన్), $B_2$ (రైబోఫ్లేవిన్), $B_3$ (నియాసిన్) లాంటివి ప్రధానంగా శక్తి విడుదల ప్రక్రియకు, ప్రోటీన్, పిండి పదార్థం, కొవ్వుల జీవక్రియల్లో అవసరమవుతాయి. $B_9$ (ఫోలిక్ ఆమ్లం), $B_{12}$ (సయనకోబాలమిన్) విటమిన్లు హిమోగ్లోబిన్ ఏర్పడటానికి, ఎర్ర రక్త కణాల పరిపక్వతకు తోడ్పడతాయి. బలమైన ఎముకలు, దంతాలకు, కాల్షియం, ఫాస్ఫరస్ జీవక్రియ నియంత్రణకు విటమిన్ D అవసరమవుతుంది. ఇది సూర్యరశ్మి నుంచి లభిస్తుంది. విటమిన్ K ఒక అనుబంధ రక్తస్కంధన కారకంగా వ్యవహరిస్తుంది.

ఆరోగ్యకరమైన చర్మానికి, ప్రత్యుత్పత్తి వ్యవస్థ అభివృద్ధికి విటమిన్ E అవసరం. నోటి ఆరోగ్యానికి, బలమైన చిగుళ్లకు విటమిన్ C అవసరం. విటమిన్ E, విటమిన్ C యాంటీ ఆక్సిడెంట్లుగా వ్యవహరిస్తాయి.

## కేంద్రకామ్లాలు

కేంద్రకామ్లాలు అనే జీవ రసాయనాలు జన్యు పదార్థంగా వ్యవహరిస్తాయి. ఇవి రెండు రకాలు. 1) డీ ఆక్సీ రైబో న్యూక్లిక్ యాసిడ్ (DNA), 2) రైబో న్యూక్లిక్ యాసిడ్ (RNA). వీటిలో ప్రధాన జన్యు పదార్థం DNA.

కేవలం కొన్ని వైరస్‌లలో RNA ప్రధాన జన్యు పదార్థంగా ఉంటుంది. జీవుల లక్షణాలకు సంబంధించిన సమాచారాన్ని పొందుపరుచుకోవడమే కాకుండా వాటిని కొత్త తరానికి సంక్రమింపజేసే విధులను DNA నిర్వర్తిస్తుంది. DNA, RNA రెండూ న్యూక్లియోటైడ్ అనే ప్రమాణాల పాలిమర్లు..

| విటమిన్ | రసాయనిక నామం | దాని లోపం ద్వారా వచ్చే వ్యాధులు |
|---|---|---|
| A | రెటినాల్ | రేచీకటి, కెరటోమలేసియా, జీరాఫ్తాల్మియా |
| D | కాల్సిఫెరాల్ | రికెట్స్, ఆస్టియోమలేసియా |
| E | టోకోఫెరాల్ | లోపం అరుదు. పక్షుల్లో వ్యంధ్యత్వం, నవజాత శిశువుల్లో హీమోలైటిక్ అనీమియా |
| K | ఫిల్లోక్వినోన్/ మినాక్వినోన్ | డయాథెసిస్, ఆలస్యంగా రక్తస్కంధనం |
| $B_1$ | థయామిన్ | బెరిబెరి, పాలీ న్యూరిటిస్, వెర్నికె-కోర్సకాఫ్ సింద్రోమ్ |
| $B_2$ | రైబోఫ్లేవిన్ | ఎరైబోఫ్లేవినోసిస్, గ్లాసిటిస్, కీలోసిస్ |
| $B_3$ | నియాసిన్/ నికొటినమైడ్ | పెల్లాగ్రా/ 4డి సింద్రోమ్ |
| $B_5$ | పాంటోథెనిక్ ఆమ్లం | పారెస్థీసియా |
| $B_6$ | పైరిడాక్సిన్/ పైరిడాక్సామైన్ | న్యూరోపతి |
| $B_7$ | బయోటిన్ | డెర్మటైటిస్, ఎంటిరైటిస్ |
| $B_9$ | ఫోలిక్ ఆమ్లం/ ఫొలాసిన్ | మెగలోబ్లాస్టిక్ అనీమియా |
| $B_{12}$ | సయనకోబాలమిన్ | పెర్నీసియస్ అనీమియా |
| C | ఆస్కార్బిక్ ఆమ్లం | స్కర్వీ |

### మాదిరి ప్రశ్నలు

1. చెరకురసం నుంచి ప్రత్యేకంగా తయారుచేసే మత్తు పానీయం?
   ఎ) విస్కీ బి) వోడ్కా
   సి) రమ్ డి) ఫెన్నీ
2. డీఎన్ఏలో ఏ రకమైన చక్కెర ఉంటుంది?
   ఎ) హెక్సోజ్ బి) పెంటోజ్
   సి) టెట్రోజ్ డి) ట్రయోజ్
3. సహజ చక్కెరల్లో తియ్యనిది ఏది?
   ఎ) సుక్రోజ్ బి) గ్లూకోజ్
   సి) స్టార్చ్ డి) ఫ్రక్టోజ్
4. మధుమేహ రోగుల కోసం ప్రత్యేకంగా ఉపయోగించే కృత్రిమ తీపి రసాయనం?
   ఎ) సుక్రలోజ్ బి) ఆస్పర్టేం
   సి) శాకరిన్ డి) అన్నీ
5. ఒక గ్రాము ఆల్కహాల్ ద్వారా ఎన్ని కిలో క్యాలరీల శక్తి లభిస్తుంది?
   ఎ) 4 బి) 7
   సి) 9 డి) 12
6. ఖడ్గమృగం కొమ్ముల్లో ప్రధానంగా కన్పించే ప్రోటీన్?
   ఎ) కెరాటిన్ బి) సెరిసిన్
   సి) థైబ్రోమిన్ డి) కొల్లాజెన్
7. కిందివాటిలో ఆవశ్యక అమైనో ఆమ్లం?
   ఎ) ఫినైల్ అలనిన్ బి) ఆస్పర్టిక్ ఆమ్లం
   సి) గ్లుటమిక్ ఆమ్లం డి) గ్లైసిన్
8. ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్స్ అనే ఆరోగ్యకరమైన కొవ్వు ఆమ్లాలు ఏ చేపలో లభిస్తాయి?
   ఎ) హిల్సా బి) సాల్మన్
   సి) మెకరల్ డి) అన్నీ
9. కిందివాటిలో స్యాచురేటెడ్ కొవ్వు ఆమ్లం?
   ఎ) పామిటిక్ ఆమ్లం
   బి) లినోలిక్ ఆమ్లం
   సి) లినోలెనిక్ ఆమ్లం
   డి) అరాకిడోనిక్ ఆమ్లం
10. ఆహారంలో ప్రోటీన్ల లోపం వల్ల పిల్లల్లో అభివృద్ధి కుంటుపడటాన్ని ఏమంటారు?
    ఎ) మరాస్మస్ బి) క్వాషియోర్కర్
    సి) మరుగుజ్జుతనం డి) విల్సన్ డిసీజ్
11. ప్రోటీన్ కర్మాగారాలు ఏవి?
    ఎ) మైటోకాండ్రియా బి) లైసోజోమ్‌లు
    సి) రైబోజోమ్‌లు డి) గాల్జీ సంక్లిష్టం
12. మనిషి కండరాల్లో అత్యధిక మోతాదులో కన్పించే ప్రోటీన్ ఏది?
    ఎ) ఆక్టిన్ బి) మయోసిన్
    సి) కొల్లాజెన్ డి) కెరాటిన్
13. బ్రౌన్ ఫ్యాట్ అంటే?
    ఎ) రక్త సరఫరా లేని కొవ్వు
    బి) రక్త సరఫరా ఉన్న కొవ్వు
    సి) కుళ్లుతున్న కొవ్వు
    డి) పిండి పదార్థంతో కలిసిన కొవ్వు
14. కిందివాటిలో ఎంజైమ్ కానిది ఏది?
    ఎ) పెప్సిన్ బి) టయలిన్
    సి) గ్యాస్ట్రిన్ డి) స్టియాప్సిన్
15. ఆంగ్ల అక్షరాల ఆధారంగా విటమిన్లను సంబోధించే విధానాన్ని ప్రవేశపెట్టిందెవరు?
    ఎ) కాసిమర్ ఫంక్ బి) జె.సి.డ్రామండ్
    సి) జేమ్స్ లిండ్ డి) ఐజక్‌మన్
16. ఎల్లో ఎంజైమ్ అని ఏ విటమిన్‌ను పిలుస్తారు?
    ఎ) రెటినాల్ బి) రైబోఫ్లేవిన్
    సి) బయోటిన్ డి) నియాసిన్
17. ఏ విటమిన్ లోపం ద్వారా నోటి అంచుల వద్ద పగుళ్లు ఏర్పడే కీలోసిస్ అనే వ్యాధి వస్తుంది?
    ఎ) $B_1$ బి) $B_2$
    సి) $B_3$ డి) $B_5$

### సమాధానాలు

1) సి 2) బి 3) డి 4) డి 5) బి
6) ఎ 7) ఎ 8) డి 9) ఎ 10) బి
11) సి 12) బి 13) ఎ 14) సి 15) బి
16) బి 17) బి.

# How many steps will be...

BANK EXAMS
REASONING

## INPUT-OUTPUT

In Input-Output problems an aspirant is asked to imagine a kind of computer or a word processing machine which performs some operations repeatedly on a given input as per a pre-fixed manner and subsequently different output are given in different steps.

**Arrangement:** The words or the numbers are arranged as per a fixed order.

Generally the order can be alphabetical order incase of words, increasing or decreasing incase of numbers. Arrangement ends as soon as the desired order is achieved.

In case of arrangement a word that comes alphabetically first (or last) in a dictionary will go to first (or last) place, in the first step. Similarly a word which comes second (or second last) in alphabetical order which go to second (or second last) place and so on.

If the input consists of numbers, the smallest (or largest) number going to the first (or last) place in first step. Similarly the second smallest (or second largest) will go to second (or second last) place in the second step.

**Directions (Q.No: 1–5):** ***Study the following information carefully and answer the questions given below:***

A word and number arrangement machine when given an input line of words and numbers rearranges them following a particular rule in each step. The following is an illustration of input and various steps of rearrangement. (All the numbers are two digit numbers).

**Input:** plan more vacation 35 56 92 nice holiday tours 84 61 12
**Step I:** 92 plan more vacation 35 56 nice tours 84 61 12 holiday
**Step II:** 92 84 plan vacation 35 56 nice tours 61 12 more holiday
**Step III:** 92 84 61 plan vacation 35 56 tours 12 nice more holiday
**Step IV:** 92 84 61 56 vacation 35 tours 12 plan nice more holiday
**Step V:** 92 84 61 56 35 vacation 12 tours plan nice more holiday
**Step VI:** 92 84 61 56 35 12 vacation tours plan nice more holiday

And Step VI is the last step of the rearrangement as the desired arrangement is obtained.

As per the rules followed in the above steps, find out in each of the questions the appropriate step for the given input.

**Analysis:** On observing the last step it can be concluded that numbers are arranged in the descending order from left end and the words are arranged in the alphabetical order from the right end. The first five steps reveal that one number and one word are arranged in the respective order in each step. Each time the remaining numbers are pushed to the right.

**Questions:**

**Input:** hard work pays 96 42 in 79 long run 18 25 57

1. **Which step number is the following output?**
   96 79 57 42 work run 18 25 pays long in hard
   1) Step II 2) Step III
   3) Step IV 4) Step V
   5) There is no such step

**A:** 3
As four numbers 96, 79, 57 and 42 are arranged in descending order from left and four words viz. hard, in, long and pays are arranged in alphabetical order from right end, it can be established that the given step is the fourth step of the arrangement.

2. **How many elements (words/ numbers) are there between "work" and "in" as they appear in Step III?**
   1) Six 2) Five
   3) Seven 4) Four
   5) Three

**A:** 1
In the III step the elements 96, 79 and 57 will take the first three positions and the word 'work' will take the fourth position from the left end. Similarly the word 'in' will occupy the second position from right end (i.e. eleventh position from the left end). Therefore there are 11– 4– 1 = 6 elements (words/numbers) between 'work' and 'in'.



3. **Which of the following represents the positions of "pays" in the Step II?**
   1) Seventh from right
   2) Sixth from left
   3) Eighth from right
   4) Fourth from left
   5) Fifth from left

**A:** 4
In II step 96 and 79 will occupy the first and second positions respectively followed by the words 'work' and 'pays' in the next two positions. Therefore the word 'pays' represents the fourth position from the left end in step II.

4. **Which word/ number would be at the seventh position from the right in the Step IV?**
   1) work 2) run 3) long
   4) 18 5) 25

**A:** 2
In Q. No. 1, the IV step is given. It can be seen that the word 'run' takes seventh position from the right end.

5. **Which word/number would be third to the left of the fourth element from the right in the Step III?**
   1) pays 2) 42 3) run
   4) 18 5) work

**A:** 2;
The element third to the left of fourth element from the right will be 4+3=7th element from the right.Therefore the same element will occupy13–7=6th position from the left end. In step III 96, 79 and 57 will occupy the first three positions followed by 'work', 'pays' and 42 in the subsequent three positions. Therefore the number 42 will take the sixth position from the left end in step III.

**Directions (Q.No: 6-10):** ***Study the given information and answer the following questions:***

When a word and number arrangement machine is given an input line of words and numbers, it arranges them following a particular rule. The following is an illustration of input and rearrangement. (All the numbers are two digit numbers).

**Input:** 40 made butter 23 37 cookies salt extra 52 86 92 fell now 19
**Step I:** butter 19 40 made 23 37 cookies salt extra 52 86 92 fell now
**Step II:** cookies 23 butter 19 40 made 37 salt extra 52 86 92 fell now
**Step III:** extra 37 cookies 23 butter 19 40 made salt 52 86 92 fell now
**Step IV:** fell 40 extra 37 cookies 23 butter 19 made salt 52 86 92 now
**Step V:** made 52 fell 40 extra 37 cookies 23 butter 19 salt 86 92 now
**Step VI:** now 86 made 52 fell 40 extra 37 cookies 23 butter 19 salt 92
**Step VII:** salt 92 now 86 made 52 fell 40 extra 37 cookies 23 butter 19

Step VII is the last step of the above arrangement as the intended arrangement is obtained. As per the rules followed in the given steps, find out the appropriate steps for the given input.

**Analysis:** It is observed from the last step, numbers and words are arranged alternately, words in the reverse dictionary order and numbers in the descending order from the left end or the words in the dictionary order and the numbers in the ascending order from the right end. From the first six steps it can be concluded that every time a word and a number are arranged in dictionary order and ascending order respectively from the left end but they are pushed to right in the subsequent steps.

**Questions:**

**Input:** 32 proud girl beautiful 48 55 97 rich family 61 72 17 nice life

6. **How many steps will be required to complete the given input?**
   1) Five 2) Six 3) Seven
   4) Eight 5) Nine

**A:** 3
There are fourteen elements in the given input. In each step a word and a number (two elements) are arranged in the respective order, it will take 14 by 2 i.e. 7 steps to complete the arrangement.

7. **Which of the following is the third element from the left end of Step VI?**
   1) beautiful 2) life 3) 61
   4) nice 5) 17

**A:** 4
In V step, the word 'nice' will take the first position and the number 61 will take the second position. In the subsequent VI step they are pushed towards right taking third and fourth positions respectively. Therefore the word 'nice' will take the third position from the left end in the VI step.

8. **Which of the following is Step III of the given input?**
   1) proud 72 girl 48 family 32 beautiful 17 55 97 rich 61 nice life
   2) life 55 girl 48 family 32 beautiful 17 proud 97 rich 61 72 nice
   3) girl 48 family 32 beautiful 17 proud 55 97 rich 61 72 nice life
   4) family 32 beautiful 17 proud girl 48 55 97 rich 61 72 nice life
   5) girl 48 life 55 family 32 beautiful 17 proud 97 rich 61 72 nice

**A:** 3
In III step, the word 'girl' will take the first position and the number 48 will take the second position. Since the word 'family' and the number 32 take the first and second positions in the previous step, will occupy the third and fourth positions respectively in Step III. Only option 3 will satisfy the above two conditions.

9. **What is the position of nice from the left end in the final step?**
   1) Fifth 2) Sixth 3) Seventh
   4) Eighth 5) Ninth

**A:** 1
The word 'nice' takes the first position in Step V and in each of subsequent VI and VII steps two elements precede this word. Therefore a total of four elements precede the word 'nice' that means the word 'nice' will take the fifth position from the left end in the final step.

10. **Which element is third to the right of 'family' in Step V?**
    1) beautiful 2) 17 3) proud
    4) 97 5) 32

**A:** 2
In step II the word 'family' takes the first position, the number 32 the second position, the word 'beautiful' the third position and the number 17 the fourth position from the left end.
In every subsequent steps the elements 'family 32 beautiful 17' will be pushed to the right with no element coming in between them. Therefore the element third to the right of 'family' will be 17 in each of the steps from II to VII. .

Edited, Printed, Published, Owned by Kadapala Mallikarjuna Rao, D.No. : 2-137, Ambedkar Colony, Narpala(M) Ananthapuram (D). A.P.515425, Printed at Ritik Printers, D.No. : 2-137, Ambedkar Colony, Narpala(M), Ananthapuram(D), A.P.515425, Editor : Kadapala Mallikarjuna Rao, RNI No.APTEL/2017/71616, Cell : 8520000806 Email : anantha.atp123@gmail.com